నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
1
గురువారం 20 జులై 2023

'అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి'

నవతెలంగాణ - అడ్డగూడూర్

మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వందశాతం పూర్తి చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య , వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య , ఎంపీడీవో చంద్రమౌళి, తహసీల్దార్ దశరథ నాయక్, ఎంపీఓ ప్రేమలత , పీఏసీఎస్‌చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు , ఆయా శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

మానవాళి మనుగడకు చెట్లే ఆధారం

నవతెలంగాణ- తుంగతుర్తి

మానవాళి మనుగడకు చెట్లే ఆధారమని,ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు తన కళాబృందంచే హరితహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత పచ్చదనంతో తెలంగాణ విరజిల్లాలనే ఆకాంక్షతో సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ హరితహారం దేశానికే ఆదర్శమన్నారు. విరివిగా మొక్కలు నాటడం వల్ల పర్యావరణ కాలుష్యం కాకుండా అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు గంట బిక్షపతి, శంకర్, సాయి, చిప్పలపల్లి సుధాకర్, పల్స నిర్మల, నెమ్మాది స్రవంతి, సిరిపంగి రాధ ,ప్రియదర్శిని, ఇందిర ,తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు అందుబాటులో ఉంచాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మునగాల

వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతాంగానికి సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం



నర్సింహులగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సీజన్‌లో రైతు ప్రతినిధులతో జిల్లా డివిజన్ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో పండించే పంటల వారీగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. కానీ జిల్లా రాష్ట్రస్థాయిలో కూడా అలాంటి సమావేశాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఈ కారణంగా రైతాంగం ఎరువులు, విత్తనాల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటుందన్నారు. ప్రభుత్వం ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం కోసం వెంటనే నిధులను విడుదల చేయాలన్నారు. లక్ష రూపాయల వరకు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్ల కాలంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టడం కోసం తీసుకొచ్చిన చట్టాలను రైతాంగం పోరాడి రద్దుచేయించింద న్నారు. మోడీ కార్పొరేట్ కబంధ హస్తాల నుండి దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతాంగంపైన ఉందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామపంచా యతీ కార్మికులు గత 14 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోక పోవడం దుర్మార్గం అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఇస్తు న్న 3 లక్షల రూపాయలు ఏమాత్రం స రిపోవని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. మునగాల ప్రాంతంలో రైతాంగానికి కరెంటు మూడు నాలుగు గంటలు మాత్రమే ఇస్తుండటంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతాంగానికి 24 గంటలు కరెంటు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం హామీ అమలు కావడం లేద న్నారు. రైతులు పేదలు వ్యవసాయ కా ర్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే చర్యలు తీ సుకొని సమస్యలు పరిష్కారం చేయాలని లేని ఎడల ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జూల కంటి కొండారెడ్డి, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, శాఖ కార్యదర్శి మారం వెంకట్‌రెడ్డి, నందిపాటి శ్రీరాములు, మారం వుదయమ్మ, సీఐటీయూ మండల కన్వీ నర్ బచ్చలకూరి స్వరాజ్యం, ఐద్వా నాయకురాలు బచ్చలకూరి మంగమ్మ, జూలకంటి విమలమ్మ పాల్గొన్నారు.

సైదమ్మ మృతి పార్టీకి తీరనిలోటు

మండలంలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకురాలు సోమపంగు సైదమ్మ మృతి బాధకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి అన్నారు. పార్టీశాఖ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసిన సీనియర్ నాయకులు సోమ పొంగు గురవయ్య సతీమణి సైదమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. బుధవారం గ్రామంలో జరిగిన ఆమె దశదిన కార్యక్రమానికి రంగారెడ్డి మల్లు లక్ష్మి హాజరై మాట్లాడారు. సైదమ్మ కుటుంబం గ్రామంలో జరిగిన అనేక పో రాటాలు ఉద్యమాల్లో పాల్గొన్నారని ఆమె సేవలను కొనియాడారు. అంతకుముందు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జి ల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి చంద్రయ్య, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మండల కార్యదర్శి సభ్యులు షేక్ సైదా, వీర బోయిన వెంకన్న, తుమ్మల సతీష్ గ్రామశాఖ కార్యదర్శిలు మారం వెంకటరెడ్డి, నందిపాటి శ్రీరాములు,మారం ఉదయ మ్మ నాయకులు రాచకొండ భగత్ సింగ్, వెంకటేశ్వర్లు,రమేష్, నాగరాజు, గణే ష్, ధనలక్ష్మి, నాగమ్మ ఈదమ్మ, పాల్గొన్నారు.

ఎంపీపీకి పదవీ గండం తప్పదా!

- విహారయాత్రలో ఎంపీటీసీలు
- ఒంటరైన ఎంపీపీ

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ఎంపీపీకి పదవీ గండం తప్పే పరిస్థితి కనబడటం లేదని పలువురు చర్చించుకుంటున్నారు.ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్ రెడ్డి పై అవిశ్వాసం పెట్టేందుకు 11మంది ఎంపీటీసీలు ఈనెల 6న చౌటుప్పల్ ఆర్డీఓకు ఫిర్యాదు చేసిన విషయం పాఠకులకు విధితమే. మండల పరిషత్తు ఏర్పడ్డప్పటినుంచి ఇప్పటివరకు ఎంపీపీలపై అవిశ్వాస తీర్మానం పెట్టిన చరిత్ర ఇక్కడ లేదు. అధికార పార్టీకి చెందిన ఎంపీపీ పై సొంత పార్టీ ఎంపీటీసీలే అవిశ్వాసం పెట్టడం గమనార్హం. మెజార్టీ ఎంపీటీసీ సభ్యుల నిర్ణయం మేరకు అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అధికారులు ఈనెల 28 తేదీని ఖరారు చేశారు. ఈ మేరకు ఎంపీటీసీలకు సమావేశానికి హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్ రెడ్డితో పాటు 13 మంది ఎంపీటీసీలు ఉండగా ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన 11 మంది ఎంపీటీసీలలో గుజ్జ ఎంపీటీసీ ఇటీవల మృతి చెందారు. మిగిలిన పదిమంది అదే పట్టుదలతో వ్యవహరిస్తున్నారు. అవిశ్వాస తీర్మానానికి అధికారులకు నోటీసులు అందజేసిన ఎంపీటీసీలను తన వైపు మార్చుకోవడంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్ రెడ్డి పూర్తిగా విఫలం చెందినట్టు చర్చ జరుగుతున్నది. అవిశ్వాస తీర్మానంకు నోటీసులు అందజేసిన పదిమంది ఎంపీటీసీలలో ఒకరు అనారోగ్య కారణాల రీత్యా స్థానికంగా ఉండగా అధికార పార్టీకి చెందిన తొమ్మిది మంది విహారయాత్రలో ఉన్నట్టు తెలుస్తుంది. 28న నిర్వహించే అవిశ్వాస ఓటింగ్‌లో పదిమంది పాల్గొంటామంటూ ఎంపీటీసీలు బహిరంగంగానే చెప్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఎంపీపీ నడవడిక అంటున్నారు.ఈనెల 28న ఎంపీపీ పై ప్రవేశపెట్టే అవిశ్వాస ఓటింగ్ లో 9 మంది ఎంపీటీసీలు పాల్గొని వ్యతిరేకంగా ఓటు వేసినట్టయితే ఆరోజు తో ఉమాదేవి ఎంపీపీ పదవి ముగిసినట్టేఅవుతుంది. ఇదే జరిగితే ఉమాదేవి ప్రేమ్‌చందర్ రెడ్డి బీఆర్ఎస్‌లో కొనసాగుతారా? ఇతర పార్టీలోకి వెళ్లిపోతారా? అన్న చర్చ జరుగుతుంది. తదుపరి నూతన ఎంపీపీని ఎన్నుకునేందుకు అధికారులు గడువు ఇవ్వనున్నారు.





నూతన ఎంపీపీ ఎవరు?

ప్రస్తుతమున్న ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్ రెడ్డి పై అవిశ్వాసం నెగ్గితే నూతన ఎంపీపీ ఎవరు అన్నదానిపై చర్చ జరుగుతుంది. మొదటినుంచి ఎంపీపీ పదవిని ఆశించిన కంకణాలగూడెం ఎంపీటీసీ దోనూరు శ్రావణి జైపాల్ రెడ్డి అని కొంతమంది అంటుండగా కాంగ్రెస్ నుంచి ఎంపీటీసీగా గెలుపొంది ఉప ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో చేరిన గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ అని మరి కొంతమంది ఎవరికి వారు చర్చించుకుంటున్నరు. ఇరువురు ఆర్థికంగా ఉన్నందున వీళ్లలో ఎవరో ఒకరు ఎంపీపీ అయ్యేది ఖాయమని ప్రజలంటున్నారు.

ప్రస్తుత ఎంపీపీ పార్టీ వీడనున్నారా?

గత ఎంపీటీసీ ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లో నివాసముంటున్న గుప్త ఉమా ప్రేమ్‌చందర్ రెడ్డి ఎంపీపీ అయ్యారు. వ్యక్తిగత కారణాల గత కొంతకాలంగా స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో విభేదించారు. మునుగోడు ఉప ఎన్నికలకు ముందే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరుతారని ప్రచారం జరిగింది. రాష్ట్ర నాయకుల జోక్యం వల్ల స్తబ్దంగా ఉన్న వారు స్థానిక ఎమ్మెల్యేతో సన్నిహితంగా ఉండడం లేదు అని ప్రచారం జరుగుతుంది. ఎమ్మెల్యే సన్నిహితులైన అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీలు ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టి తొలగించేందుకు సిద్ధపడ్డారు. దీంతో ఆమె ఎంపీపీ పదవిపోవడం ఖాయమైంది. పదవి పోయాక పార్టీలో ఉంటారా లేదా ఇతర పార్టీలో చేరుతారా అన్నది చర్చనీయాంశమైంది.

బోరుబావిలో చిక్కుకున్న మహిళ సురక్షితం

నవతెలంగాణ -బొమ్మలరామారం

వరి నాటుకు వెళ్లిన మహిళ కూలీ పొలంలోని బోరుబావి కేసింగ్‌లో ఇరుక్కుని నాలుగు గంటల పాటు నరకయాతన పడింది. చివరకు పోలీసులు, స్థానికులు శ్రమించి బోర్ బావిని తవ్వి సురక్షితంగా మహిళా కూలీని బయటకు తీశారు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం మండలంలోని సోలిపేట గ్రామంలో జరిగింది. బుధవారంఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని సోలిపేట గ్రామపంచాయతీ చెందిన రైతు గోలిపల్లి వెంకటరెడ్డి పొలంలోకి మహిళలు నాటు వేసేందుకు కూలీలు వెళ్లారు. నారు మడిలో గతంలో తవ్వించిన బోరుని నీళ్లు రాకపోవడంతో అలాగే వదిలివేశారు. అదే మడిలో కూలీల సహకారంతో మంగళవారం వేసే క్రమంలో అదే గ్రామానికి చెందిన మహిళా కూలీ బోయిన పద్మ కాలు ప్రమాదవశాత్తు బోరు కేసింగ్ లో ఇరుక్కుని నడుం లోతులో దిగిపోయింది. వెంటనే గుర్తించిన తోటి కూలీలు, పొలం యజమాని అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే సహాయక చర్యలను అందించేందుకు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తన సిబ్బంది సహకారంతో నాలుగు గంటల పాటు శ్రమించి జేసీబీతో బోరు బావికి సమాంతరంగా గుంతను తీసి సురక్షితంగా మహిళాను వెలికితీశారు. చికిత్స కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుండి యశోద హాస్పిటల్, చికిత్స



పొందుతున్నారు .దీంతో గ్రామస్తులందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్పందించిన వెంటనే రక్షణ సహాయ సహకారాలు అందించి న పోలీసులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి : ఎస్సై శ్రీనివాస్ రెడ్డి

రైతుల పొలాల్లో ప్రమాద కరంగా వున్న బోరుబావులను గుర్తించి వెంటనే పూడ్చి వేయాలని, వర్షాకాలం ప్రజలంతా పనుల నిమిత్తంలో జాగ్రత్త పాటించాలని, చుట్టుపక్కల రైతుల పొలాలలో ఎక్కడైనా,బోరుబావులను పూడ్చి వేయాలని కోరారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పెరుగుతున్న ధరలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, నిరుద్యోగం ఉపాధి సమస్యలపై అక్టోబర్ 5 న ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం బహురోజు ఇందిరా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలకు భద్రత కరువైనదన్నారు. ప్రతిరోజు ఏదో ఒక మూల దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఉపాధి హామీ పనులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు ఇవ్వడం లేదని, పని దినాలు తగ్గించి వేతనాలు తగ్గించి మహిళలకు, కూలీలకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. పెరుగుతున్న ధరలతో కొనలేని, తినలేని పరిస్థితులు దాపురించాయని, ఈ సమస్యల పరిష్కారానికై దేశవ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యంలో వేలాదిమంది చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టామని, మహిళలు వేలాదిగా పాల్గొనాలని కోరారు. సెప్టెంబరు, ఆగస్టు నెలలో ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా సర్వేలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వేల అనంతరం జీపు జాతాలు, ఎంపీడీవో ఆఫీసుల ముందు ధర్నాలు, వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. పాలక ప్రభుత్వాల తీరు వలన విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారిందని, అధిక ఖర్చుల భారం పైనబడి సామాన్య ప్రజలు చితికి పోతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా సరోజ, భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యుల ఎండి.సుల్తానా, వెంకటమ్మ, కనుకుంట్ల ఉమారాణి పాల్గొన్నారు.

అభివృద్ధిలో అందరూ భాగస్వాములుకావాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



నవతెలంగాణ-కోదాడరూరల్

అభివృద్ధిలో అందరూ భాగస్వాములుకావాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 75 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న 1000 మెట్రిక్ టన్నుల గోదాంకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం పిఎసిఎస్ చైర్మెన్ నంబూరు సూర్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై పోయాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు పురుగుమందులు అందజేయడమే కాక రైతులు తమ పంటను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున లక్షల రూపాయలు బడెజ్ట్ కేటాయిస్తున్నామని తెలిపారు. ముందుగా గ్రామానికి చెందిన నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఏటీఎం సదుపాయం కల్పించాలని, ప్రధాన రహదారి వెంబడి మట్టి పోయించి ప్రమాదాల జరగకుండా చూడాలని, గ్రామ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఎమ్మెల్యేని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, స్థానిక సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్, ఏడీఏ వాసు, నాయకులు మందలపు శేషు, గంట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, మల్లెల పుల్లయ్య, ఉన్నం హనుమంతరావు, సీఈఓ జాన్మియా, గ్రామ శాఖ అధ్యక్షులు పాపారావు, కొండ సైదులు, పాపారావు, రాజు, జిల్లా బోస్, వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- చేనేతపై కేటీఆర్ ది ఆర్భాటమే
- అమలుకు నోచుకోని పథకాలు
- రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

చేనేత కార్మికుల దగ్గర మార్కెటింగ్ లేక నిల్వ ఉన్న వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. బుధవారం దొడ్డి కోమరయ్య భవన్‌లో తెలంగాణ చేనేత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ మాస్టర్ వీవర్స్ దగ్గర ఉన్న కోట్లాది రూపాయల విలువ గలిగిన వస్త్రాలు మార్కెటింగ్ లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ మధ్యకాలంలో చేనేతపై అధికారుల సమీక్ష సమావేశంలో ఆగస్టు 7 చేనేత దినోత్సవాన్ని ఆర్భాటంగా పండుగ వాతావరణంలో జరుపాలని నిర్ణయించడం సిగ్గుచేటన్నారు. చేనేత జౌలిశాఖ మంత్రి కేటీఆర్ చేనేత పై ప్రచార ఆర్భాటాలు తప్ప ఏ ఒక్క సమస్య పరిష్కారం దిశగా చర్యలు లేవని ఆరోపించారు.



మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా చేనేత కార్మికులకు ఇచ్చిన యార్న్ సబ్సిడీ నగదు బదిలీ, మరణించిన చేనేత కార్మికుల వయస్సు 75 సంవత్సరాలు వరకు ఎక్స్గ్రేషియా వర్తింపు తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలు ఎన్నికలు నిర్వహించి వాటి బలోపేతానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్టు లలో చేనేత చీరలను లబ్దిదారులకు ఇచ్చి చేనేత కార్మికులకు పని కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆగస్టు 7 చేనేత దినోత్సవం నాటికి మాస్టర్ వివర్స్ దగ్గర నిల్వ ఉన్న వస్త్రాలను అన్నింటిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేనియెడల వచ్చే ఎన్నికల్లో తమ ఓట్ల ద్వారా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం, జిల్లా సహాయ కార్యదర్శి రావిరాల మారయ్య, రాపోలు వెంకన్న, గోశిక నరసయ్య, ఏలే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతో హక్కులను సాధించుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్య ఉద్యమాల ద్వారా పోరాడి కార్మిక హక్కులను సాధించుకోవచ్చని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలోని మున్నూరు కాపు భవనంలో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణా తరగతుల సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు నాటి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను నేడు దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో కార్మిక వర్గానికి అత్యంత ప్రమాదకరంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చేందుకు కుట్రలు పండుతున్నదని మండిపడ్డారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం పూర్తి మద్దతు ప్రకటిస్తూ కార్మిక వర్గాన్ని మోసం చేస్తున్నదని విమర్శించారు. నరేంద్ర మోడీ.కేసీఆర్ ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ చట్టసభలలో అనుకూలంగా మాట్లాడడం ప్రజలను కార్మిక వర్గాన్ని మోసం చేయడమేనన్నారు. పాలక ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించకుండా శ్రమ దోపిడీ చేస్తున్నాయన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆగస్టు 9, 10వ తేదీలలో మహా పడావ్ క్రమంలో భాగంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ఆందోళన కార్యక్రమానికి అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతులకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా వైస్ ప్రిన్సిపాల్ గా జిల్లా అధ్యక్షులు దాసరి పాండు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, సుబ్బూరి సత్యనారాయణ, తుర్కపల్లి సురేందర్, గొరిగె సోములు, మాయ కృష్ణ, బోడ బాగ్య, గడ్డం ఈశ్వర్, ప్రీమియం యూనియన్ కార్యదర్శి పుప్పాల గణేష్, సిఐటియు జిల్లా నాయకులు గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ, బొడ్డుపల్లి వెంకటేశం, పోతరాజు జహంగీర్, రాధారపు మల్లేష్, వరలక్ష్మి, లళిత తదితరులు పాల్గొన్నారు.



నేడు కలెక్టరేట్ వద్ద నిరసన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నట్లు టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య తెలిపారు. పీజీలో 55 శాతం, ఎస్సీ, ఎస్టీలు అయితే 50శాతం మార్కులు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. నెట్, సెట్, పీహెచ్ డీలతో పాటు బోధనా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు ఈ నెల 22 వ తేదీ సాయంత్రం 5గంటలలోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఇంటర్వ్యూ తేదీ దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. తెలుగు-01, వాణిజ్య శాస్త్రం 02, కంప్యూటర్ సైన్స్ 01 పోస్టులు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు.

మోడీ హయాంలో సంక్షోభంలోకి వ్యవసాయం

- పంటల సాగు ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం విఫలం
- ఏటా 13 వేల మంది రైతులు మృతి
- లక్ష రుణమాఫీ వెంటనే చేయాలి
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మోడీ అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా వ్యవసాయం సంక్షోభంలో పడిందని, పంటల సాగు విషయంలో ముందస్తు ప్రణాళిక చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అఖిల భారత కిసాన్ సభ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో పంటల సాగు చేసుకునేందుకు అనేక వనరులు ఉన్నప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. 41 కోట్ల సాగు భూమి ఉన్నప్పటికీ కేవలం 30 కోట్ల పంటలను మాత్రమే సాగు చేస్తున్నారని చెప్పారు. తక్కువ సాగుభూమి ఉన్న అమెరికా, చైనా లాంటి దేశాలు పంటలను సాగు చేస్తున్నారని చెప్పారు. పంటలను సాగు చేసుకోవడంలో ప్రభుత్వం సరైన ప్రణాళిక రూపొందించడం లేదని విమర్శించారు. దాని ఫలితంగా ప్రతి ఏటా 13 వేల మంది రైతులు చనిపోతున్నారని వాపోయారు. ప్రతి సీజన్‌లో ముందుగానే వ్యవసాయ అధికారులతో భూముల నాణ్యతలను పరిశీలించి వాటి కనుగుణమైన పంటను సాగు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. దీనికోసం సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలన్నారు. ఎరువులపై సబ్సిడీని ఎత్తివేయడం సరైన కాదని, రైతులకు అందుబాటు ధరలు ఎరువులను అందించాలని కోరారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పాలనే ఉద్దేశంతో కొత్త చట్టాలు తీసుకొస్తున్నారని, రైతులు అప్రమత్తంగా ఉండి వాటిని తిప్పి కొట్టాలన్నారు. ఎరువుల ధరలు పెంచి రైతులపై అధిక ధరలు మోపుతున్నారని, తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలన్నారు. లక్ష రుణమాఫీ ఏకకాలంలో చేయాలని, ఐకేపీలలో ధాన్యం అమ్ముకున్న రైతులకు తక్షణమే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెను విరమింప చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఖాళీ స్థలం ఉన్న వారందరికీ గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రేమిడల పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, ఎండీ.అంజాద్, పఠాని శ్రీను, బాబు నాయక్, వెంకట్‌రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలి

- మొక్కల పంపిణీ వారంలోగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తెలంగాణకు హరిత హరం కార్యక్రమంలో మొక్కలు నాటే లక్ష్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలతో, హరితహారం, సంపద వనాలు, ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఇంటింటికి మొక్కలు పంపిణీ,నాటుట మొదలగు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటికి మొక్కల పంపిణీ నాటించే కార్యక్రమము వారం రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గుర్తించిన స్థలాలలో మొక్కలు నాటడానికి మండల స్థాయి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవోల వద్ద ఫారెస్ట్, మున్సిపాలిటీల మొక్కల లక్ష్యం తప్ప మిగతా అన్ని ప్రాంతాలలో మొక్కలు నాటడానికి అవసరమైన అన్ని రకాల నివేదికలు, రిపోర్టులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ లలో డైలీ రిపోర్టులు, ఇంకుడు గుంతలు, మొక్కలు, చెల్లింపులు ఒకే రకంగా ఉండాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వరాదని సూచించారు. బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పల్లె ప్రకృతి వనాలలో ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటించాలని అధికారులను కోరారు. వివిధ ప్రభుత్వ శాఖలకు లక్ష్యంగా కేటాయించిన వివరాలను ఎంపిడిఓ లు ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షించుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న అన్ని రకాల పనులకు సంబంధించిన రిపోర్టులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు పంపించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల సమగ్ర వివరాలను స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీఆర్డీఓ కాళిందిని, డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

- జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.19,000 ఇవ్వాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



చండూర్

నవతెలంగాణ-చండూర్

ఈనెల 21న కలెక్టరేట్ ముట్టడిని గ్రామపంచాయతీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం చండూరు మండల కేంద్రంలోని నిరవధికి సమ్మెలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఆలోపు పీఆర్సీ జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక హెూదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలు పరిష్కరించకుండా అధికారులు అదిరించి బెదిరించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోటీ కార్మికులను పెడితే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి కార్మికుల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న జేఏసీ రాష్ట్ర కమిటీ తోటి చర్చలు జరిపి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ ముగుదాల వెంకటేశం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు, బీఎస్పీ మండల అధ్యక్షులు ప్రభుదాసు, ఐఎన్‌టీయూసీ నాయకులు రఫీ, మాల మహానాడు మండల అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



తిప్పర్తిలో...

కార్మికులకు రూ.19 వేల కనీస వేతనం అమలు చేయాలి

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నల్లగొండ కలెక్టరేట్ : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పీఆర్సీ జీవో 60 ప్రకారం రూ.19 వేల కనీస వేతనాలు అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తి మండలం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, శ్రీనివాసాచారి, వెంకటమ్మ, ప్రమీల, బుజ్జమ్మ, పీరయ్య, మర్తమ్మ, వజ్రమ్మ, సైదమ్మ, జానమ్మ, అంజమ్మ,పరమేష్, నర్సింహ, లింగయ్య, లచ్చయ్య, వెంకన్న, పీ.సైదులు, యాదయ్య, ఖలీల్, జానమ్మ, శేషగిరిరావు,ఇమామ్, హుస్సేన్, కృష్ణ,మట్టయ్య, అంజయ్య,లలాయ్య, సౌందర్య, పరశురాములు, వెంకన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో...

గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె బుధవారం 14వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రచార కార్యదర్శి ఇరిగి ఎల్లేష్, పోలే నాగమణి, బక్కతోళ్ల రేణు, వడ్డేపల్లి యాదయ్య, దున్న అనిల్ కుమార్, చింతకింది భద్రయ్య, పొట్ట పంగి సైదులు, నరేష్, శ్రీశైలం, సింగపంగా కిరణ్ కుమార్, పెరిక వాణి, సైదమ్మ, సమీనా, ఎదుల వాణి, బక్కతోళ్ల మల్లయ్య పోలే బిక్షమయ్య, కాసర్ల భాస్కర్, పోలే భీమయ్య, అంజమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు14వ రోజు సమ్మెలో భాగంగా పెద్దవూర మండల గ్రామపంచాయతీ కార్మికులందరు బుధవారం ఒంటికాలిపై నిలబడి తమ సమ్మె నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండలం అధ్యక్షుడు మంగారెడ్డి, మండల కార్యదర్శి ఊర ప్రభాకర్, మండల నాయకులు శ్రవణ్, సంజీవ, చైతన్య, శంకర్, శ్రీను, రాజారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి



వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని, మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనమని, రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం నేల్వలపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు కరెంటు కష్టాలకు కారణమే కాంగ్రెస్ అసమర్ధ, దుష్ట పాలన వల్ల రైతులు ఆరోజుల్లో అరిగోస పడ్డారు. అందుకే ఆ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారు. అయినా ఇంకా బుద్ధిరాలేదు. రేవంత్‌రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడన్నారు. సర్కారు వ్యవసాయానికి అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించాలని, 3 గంటలు వద్దు 3 పంటలు కావాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానానికి రైతుల ఆమోదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, చింతపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నెల్వలపల్లి గ్రామ సర్పంచ్ గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి, ప్రదాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, దళిత బంధు జిల్లా సభ్యులు మాస భాస్కర్, బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె పోరాట ఫలితంగానే ఏరియర్స్

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-చండూర్



సమ్మె పోరాట ఫలితంగా చండూర్ మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ సాధించుకున్నారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి చర్చలు జరిపిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా సకాలంలో మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ ఇవ్వకపోవడం వలన మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టారని, వారి సమ్మె ఫలితమే వారి హక్కులు సాధించుకున్నారని తెలిపారు. గత ఏడు రోజుల నుండి సమ్మె కొనసాగించి, నేటి నుంచి సమ్మె విరమింప చేశామని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడం వల్ల 16 లక్షల 50 వేల రూపాయలు, 10 నెలల ఏరియర్స్ సాధించుకోవడం జరిగిందనివారు అన్నారు. చట్ట ప్రకారం ఆదివారం సెలవు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ తెలిపారని చెప్పారు. ఈ పోరాటంలోఅన్ని రాజకీయ పార్టీలుఅండగా నిలబడి ఈ సమ్మెను బలపరిచినందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మికుల 10 నెలల ఏరియర్స్ కార్మికులకు వచ్చే విధంగా కృషిచేసిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి, మున్సిపల్ కార్మికుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేటి నుంచి మున్సిపల్ కార్మికులసమ్మె విరమణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, సీఐటీయూ మండల కన్వీనర్ మోగుదాల వెంకటేశం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శికత్తుల సైదులు, యూనియన్ ఉపాధ్యక్షులు లింగస్వామి, వెంకన్న, మున్సిపల్ యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రక్తం ఇచ్చి... ఆపదను తప్పించి..

- రక్తదానం చేస్తూ.. చేయిస్తూ..
- వాట్సాప్ గ్రూపులతో చైతన్యం
- ఇప్పటికే 1200 మందికి రక్తదానం
- ఆదర్శంగా శశికుమార్‌గౌడ్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండడం మనం నిత్య జీవితంలోచూస్తూనే ఉన్నాం.. ఆపద సమయంలో ఆడ, మగ, కులం, మతం వయసుతో సంబంధం లేకుండా అలాంటి వారికి రక్తం ఇచ్చి.. ఆపదను తప్పిస్తున్నాడు. రక్తదానం.. ప్రాణదానంతో సమానమన్న సూక్తిని వంట పట్టించుకునితాను రక్తదానం చేస్తూ.. పలువురితో చేయిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు నార్కట్‌పల్లి మండలానికి చెందిన పంజాల శశికుమార్ గౌడ్. నార్కట్‌పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన పంజాల గాలయ్య, సరస్వతి దంపతులకు ఇద్దరు కుమారులు. వీరిలో చిన్నకుమారుడైన శశికుమార్‌గౌడ్ 2015లో బీటెక్ పూర్తిచేశాడు. తొలుత ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగంచేసి మానేశాడు. ప్రస్తుతం నార్కట్‌పల్లిలో సొంతగా దుస్తులు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

స్నేహితుడికి డెంగ్యూ జ్వరం అవస్థకు చలించి..

శశికుమార్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న సమయంలో అతడి స్నేహితుడు డెంగీ బారినపడ్డాడు. రక్తకణాలు పూర్తిగా తగ్గిపోవడంతో అతడికి రక్తం అవసరమైంది. ఎంతప్రయత్నించినా రక్తం దొరక్కపోవడంతో స్నేహితుని కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. ఆ సమయంలోనే రక్తం అవసరం విలువ తెలుసుకుని దానంచేయాలని నిర్ణయించుకున్నాడు.

1200 మందికి రక్తదానం...

అన్ని దానాల కన్నా రక్తదానం రక్తదానం మిన్న అనే స్ఫూర్తితో స్వయంగా 2019 నుంచి ఇప్పటికి 10 మార్లు రక్తదానం, రెండుసార్లు ప్లేట్లెట్స్ దానం చేయడంతో పాటు తన స్నేహితులతో, తెలిసిన వారితో ఆపదలో ఉన్నవారికి సమాచారం తెలియగానే రక్తదానం చేయడానికి సంసిద్ధం చేస్తున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే 1200 మందికి రక్తదానం చేశారు.

70 వాట్సాప్ గ్రూపుతో చైతన్యం...

శశికుమార్ సొంతంగా 2019లో సొంతంగా వ్యాపారం ప్రారంభించినప్పటి నుంచి తానుకూడా సమాజ సేవ చేయాలని నిర్ణయించుకున్నాడు. అందుకు ఆపదలో ఉన్న వారికి రక్తదానంచేసి ప్రాణాలు కాపాడాలని అనుకున్నాడు. అప్పటి నుంచి ప్రతి మూడు నెలలకు ఒకమారు రక్తదానం చేస్తూ వస్తున్నాడు. అయితే, తానొక్కడేకాకుండా పలువురితో కూడా చేయించాలని తనతో పాటు చదివిన బీటెక్, డిగ్రీ, విద్యార్థులు, మండల కేంద్రానికి చెందిన స్నేహితులు, సన్నిహితులు, ఏపీలింగోటం గ్రామస్తులపేరిట నాలుగు వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేశాడు.

తన స్నేహితులతో ఉన్న మరో 70 వాట్సాప్ గ్రూపుల ద్వారా రక్తదానంపై యువతను చైతన్య పరుస్తూ వారితో కూడాచేయిస్తున్నాడు. ఎవరికైనా రక్తం అవసరం ఉందని తెలిసిన వెంటనే ఆయా గ్రూపుల్లో పోస్ట్ చేసిముందుకు వచ్చిన వారితో రక్తదానం చేయిస్తున్నాడు.

జాతీయస్థాయి అవార్డులతో సత్కారం



శశికుమార్ గౌడ్ వాట్సాప్ గ్రూపుల ద్వారా ఇప్పటి వరకు 1200మందికి రక్తదానం చేశారు. అంతేకాదు ప్రతినెలా ఆయాగ్రూపుల్లోని వ్యక్తులు నెలకు 50మంది వరకు రక్తం అందిస్తున్నారు. ఇటీవల ఏపీ లింగోటం గ్రామానికిచెందిన తన స్నేహితుడి తండ్రికి 18 బాటిళ్ల రక్తంగ్రూపుల సభ్యుల దార సమకూర్చి ప్రాణం కాపాడాడు. తాను చేస్తున్న సమాజసేవకు ఇప్పటికే జాతీయ స్థాయిలో అంబేద్కర్ సేవరత్న, రక్తదానం జై మహారాన్, యూనిటీ ఆఫ్ ఇండియా, వల్లూరి ఫౌండేషన్ వారి ఇండియన్ ఐకాన్ అవార్డు, జాతీయసేవాకర్త అవార్డులతో గౌరవం దక్కినట్లు శశికుమార్ తెలిపారు.

యువత ముందుకు రావాలి

ప్రతి మూడు నెలలకు ఒకమారు రక్తదానం చేయడం ద్వారా ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అత్యవసర సమయాల్లో రక్తం అందకచనిపోతున్న వారి ప్రాణాలు కాపాడొచ్చు. ముఖ్యంగా యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి. ప్రతిఒక్కరూ సమాజసేవకు తమవంతుగా పాటుపడాలి.

ఎవరికి రక్తం అవసరమైన సంప్రదించవచ్చు

పంజాల శశికుమార్‌గౌడ్

ఆపదలో ఎవరున్నా కూడా ఆడ, మగ, కులం, మతం తేడా లేకుండా ఏ సమయంలోనైనా తమకు సంప్రదిస్తే తన మిత్రుల సహకారంతో ఆపదలో ఉన్నవారికి రక్తం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాం. 8099644866 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

స్కూల్ స్వీపర్లకు కనీస వేతనమివ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న స్కూల్ స్వీపర్ల దీక్షా శిబిరానికి ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. పాఠశాలల్లో అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్న స్వీపర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన వారి స్థానంలో వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని, నెలకు 10,500 పెన్షన్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, అర్హత కలిగిన వారికి జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మండల కన్వీనర్ పోలె సత్యనారాయణ, స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పనస నర్సింహగౌడ్, హనీఫ్, మేడిగా నాగయ్య, పూలమ్మ, ఇస్మాయిల్, స్వామి, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రంను సద్వినియోగించుకోవాలి

- హలియా ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ రాంబాబు

నవతెలంగాణ-హలియా



వినియోగదారుల సేవా కేంద్రం సేవలను అందరూ వినియోగించుకోవాలని హాలియా ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ రాంబాబు అన్నారు. బుధవారం హాలియాలో నరేష్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సేవ కేంద్రంలో నగదు డిపాజిట్ ఉపసంహరణ సేవలతో పాటు కేవైసీ సౌకర్యం, బీమా సేవలు పాస్ బుక్ ప్రింటింగ్ కూడా అందుబాటులో ఉంటాయని, నూతన ఖాతాలు కూడా తెరవబడుతాయని, ఇలాంటి సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎస్బిఐ ఎఫ్ఐ మేనేజర్ శ్రీకాంత్, పే పాయింట్ అధికారి కంకు నరేష్, నరేష్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నరేష్, సేవా కేంద్రం నిర్వాహకుడు ఆదిత్య, స్టాఫ్ మల్లికార్జున్, మహేశ్వరి, మురళి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



జగదీశ్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సంజయ్‌దాస్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

సూర్యపేట పట్టణంలో త్రివేణి ఫంక్షన్ హాల్‌లో బుధవరం రాత్రి జరిగిన విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు కూనూరు సంజయ్ దాస్ హాజరై మంత్రి జగదీశ్‌రెడ్డికి సీఎం కేసీఆర్‌తో మంత్రి ఉన్న చిత్ర పటాని బహూకరించి, వేముల వాడ రాజన్న ప్రసాదాన్ని ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వెల్దుర్తి రాజుచారి, అరూరి కృష్ణ తదితరులు ఉన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు నమోదు చేయాలి : ఆర్డీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేయాలని ఆర్డీఓ చెన్నయ్య కోరారు. నియోజకవర్గంలో ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు, బీఎల్ఓ అప్ తదితర విషయాలపై బుధవారం బూత్ లెవెల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్‌కు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘ నియమావళి ప్రకారం 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని, అందుకే స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్-2) టు ఏర్పాటు చేసి బిఎల్ఓ లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.అనిల్ కుమార్, రెవిన్యూ డివిజన్ కార్యాలయ సిబ్బంది కల్పన, జానీ షరీఫ్, సందీప్, సత్యనారాయణ, జమాల్, శ్యాంసుందర్, ఎస్ఎల్ఎంటి బాలు, డీఎల్ఎంటి గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీను, రాజు, రామచంద్రు, సైదులు, జనార్ధన్, సైదిరెడ్డి, వెంకటరెడ్డి సూపర్వైజర్లు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

బీరవోలు రాములమ్మ మృతి

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మోదిని గూడెం గ్రామ ఉపసర్పంచ్ బీరవోలు సుకన్య చంద్రశేఖర్ రెడ్డి అత్త బీరవోలు రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ పగడాల సైదులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నేటి నుండి ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పేరుగుపోయిన విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నేటినుండి జిల్లావ్యాప్తంగా సైకిల్ యాత్రను చేపట్టినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1200 కిలోమీటర్ల సైకిల్ యాత్రలో జిల్లాలోని 5 మున్సిపాలిటీలు, 27 మండలాల్లోని కస్తూరిబా పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సంక్షేమ శాఖ వసతి గృహాలు, ఆదర్శ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. వచ్చేనెల ఆగస్టు 5న చలో హైదరాబాద్ కార్యక్రమం, ఆగస్టు 31న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కేఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకాలకు అభ్యర్థుల నుండి దరఖాస్తులకు అర్హులైన ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో బోధించుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆంగ్లము, తెలుగు, హిస్టరీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్ ఇద్దరు ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు. ఈనెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం అర్హత మార్కులు ఉండాలని, పీహెచ్డీ, నెట్, సెట్ వంటి అర్హత కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్


ఆగస్టు రెండో వారంలో హైదరాబాదులో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి తూరుగంటి అంజయ్య మాదిగ సంఘ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 29న సూర్యాపేటలో జిల్లా కేంద్రంలో జిల్లా విస్తృత స్థాయి మహాసభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సభలకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి రాజు మాదిగ, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆయకట్టు రైతుల ఆందోళన

- రైతులకు శాపంగా మారిన ఎన్నెస్పీ అధికారుల నిర్లక్ష్యం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఖరీఫ్ సీజన్ మొదలై 45 రోజులు గడుస్తున్నా నాగార్జునసాగర్‌లోకి నీటి ప్రవాహం జాడ కానరాకపోవడంతో సాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతుల్లో ఆందోళన నెలకొన్నది.ఖరీఫ్ పంటలపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి.జూలై 19వ తేదీ వస్తున్నప్పటికీ వర్షాల జాడ కానరాకపోవడంతో ఆయకట్టు పరిధిలో కేవలం సాగర్ నీటి విడుదలపై ఆధారపడి పంటలు సేద్యం చేసుకుంటున్నా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది ఆయకట్టు పరిధిలో రైతులు వ్యవసాయ పనులు నిలిపివేసి వర్షాల కోసం సాగర్ నీటి విడుదల కోసం దిగాలుగా ఎదురుచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం పరిధిలో ఉన్న శ్రీశైలం నాగార్జునసాగర్‌పరిధిలోని ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం కూడా రైతులకు శాపంగా మారింది.ప్రాజెక్టులో ఆయా ప్రాజెక్టుల గెజిట్‌లో ప్రకటించిన విధంగా మినిమం నీటిని నిల్వ చేయకుండా దుబారాగా, ఇష్టానుసారంగా ప్రాజెక్టుల నుండి నీటినిపూర్తిగా వదిలేయడం వల్ల ప్రతిఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. పంటల సాగు ఆలస్యమవుతుంది.దీంతో రైతుల పంటల పెట్టుబడులు పెరగడమే కాకుండా దిగుబడి తగ్గుతుంది.సాగర్ రిజర్వాయర్‌లో 530 అడుగులు నీటి నిల్వ ఉండాలని సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన గెజిట్‌లో స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు అది పాటించడం లేదు.సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు 3 12 టీఎంసీల నీటి నిల్వ ఉంటుంది. ప్రస్తుతం 519 అడుగులు 130 టీఎంసీలు మాత్రమే ఉంది ఈ నీటిలో కేవలం 10 అడుగుల నీటిని మాత్రమే వాడుకుని అవకాశం ఉంది ఇది సాగర్ మీద ఆధారపడి ఉన్న తాగునీటి అవసరాలకే మాత్రమే సరిపోతుందని ఆయకట్టుకు నీరు ఇవ్వలేమని ఎన్ఎస్అ పిధికారులు స్పష్టం చేస్తున్నారు.ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం జిల్లాలతో పాటు సాగర్ నుండి హైదరాబాదు జంటనగరాలకు తాగునీరు ఇవ్వాల్సి ఉన్నది.శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు 215 టీఎంసీల సామర్థ్యం ఉన్నది.ప్రస్తుతం శ్రీశైలంలో 86 అడుగులు మాత్రమే నీరు ఉన్నది.ఈ ప్రాజెక్టులో కూడా గెజిట్ ప్రకారం 834 అడుగుల నీరు నిలువ ఉంచాలి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇష్టం వచ్చిన విధంగా నీటిని వినియోగించుకోవడం వల్ల ప్రస్తుతం శ్రీశైలంలో కూడా నీటినిలువ లేకుండా పోయింది అంతేకాకుండా శ్రీశైలంలో ఉన్న నీటిని నాలుగు రాయలసీమ



జిల్లాలతో పాటు నెల్లూరు మద్రాస్ పట్టణానికి కూడా తాగునీటిని శ్రీశైలం జలాశయం నుండి తరలిస్తున్నారు.శ్రీశైలం జలాశయంలో ఉన్న నీటిని కూడా హద్దుఅదుపు లేకుండా రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు వాడుకోవడం కరెంట్ ఉత్పత్తి పేరుతో దిగువకు వదలి వేయడం చేయడం మూలంగా శ్రీశైలం జలాశయంలో కూడా పూర్తిస్థాయిలో నీటిమట్టం పడిపోయింది.సాగర్ ఆయకట్ట పరిధిలో ఎగువన ఉన్న కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఉన్న ఆల్మట్టి,నారాయణపూర్, జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులోకి వరద నీరొచ్చిన తర్వాతే దిగువన ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటిని వదులుతారు.ఈ ప్రాజెక్టులు నిండడానికి కృష్ణా పరివాహక ప్రాంతంలో సరైన వర్షాలు లేకపోవడం మూలంగా అన్ని జలాశయాలలో వరద నీరురాకపోవడంతో అన్ని ఎగువన ఉన్న జలాశయాలలో కనీస నీటిమట్టం కంటే దిగువన నీరు ఉంది.దీంతో ఆయకట్టు పరిధిలో వ్యవసాయం మరింత ఆలస్యమయ్యే సూచనలు కనపడుతున్నాయి.సాగర్ ఆయకట్ట పరిధిలో ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితులు వస్తున్నప్పటికీ ఇటు ప్రభుత్వంగానే అటు ప్రాజెక్టుల అధికారులు గానీ దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడంతో రైతులు సాగునీటి గురించి ఆందోళన చెందాల్సిన దుస్థితి దాపురించింది.ఫలితంగా వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారుతుంది.నీటి కోసం రైతుల ఎదురుచూపులు తప్పడం లేదు. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో రైతులకు ప్రతి సంవత్సరం జూన్ 15 నుండి నీటిని విడుదల చేయాలని గెజిట్లో ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం అధికారులు పాటించడం లేదు.ప్రతిఏడాది జులై చివర కొన్ని సందర్భాలలో ఆగస్టు నెలలో నీటిని విడుదల చేసిన సందర్భాలు ఉన్నాయి.ప్రాజెక్టుల్లో, గెజిట్‌లో ప్రకటించినవిధంగా మినిమం నీటిని నిల్వ చేసినట్టయితే ఆ నీటిని ముందస్తుగా జూన్ నెల చివరివారంలో పంటలకు విడుదల చేయొచ్చు.అటు తదుపరి జూలై నెలలో వచ్చిన వరదలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయొచ్చు.ఇది ముందస్తుగా రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించడం వల్ల పంటలు కూడా ముందుగా చేతికి వచ్చి పంటలు పెట్టుబడి కూడా తగ్గుతుంది ఈ విషయాన్ని పాలకులు పట్టించుకోవడం లేదు నాగార్జునసాగర్ ప్రాజెక్టులో రబీసీజన్‌లో ఆరుతడి పంటలకు నేర్పడం వల్ల కొంత నీటిని ఆదా చేయవచ్చు.ఆ నీటిని ఖరీఫ్‌లో ముందస్తుగా విడుదల చేయవచ్చు ఇవేవీ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల రైతులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇప్పటికైనా రెండు రాష్ట్రాల ప్రాజెక్టుల అధికారులు ఆయా ప్రాజెక్టులలో కనీస నీటిమట్టం నిల్వ చేసినట్టయితే ప్రతి ఖరీఫ్ లో కూడా రైతులకు ఎంతగానో మేలు జరుగుతుంది.ఈ విషయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు కూడా చర్యలు చేపట్టాలి.అప్పుడే రైతులకు ఇబ్బందులు తొలుగుతాయి.సకాలంలో రైతులు పంటలు సాగు చేసుకుంటారు.



రైతులకు ఉచితంగా 24గంటల కరెంట్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

రైతులకు ఉచితంగా 24గంటల కరెంట్, రైతు బంధు, రైతు భీమా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శివగంగా లిఫ్టును ప్రారంభించి, అనంతరం రైతు వేదికలో సమావేశంలో, అనంతరం తమ్మారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మూడు పంటలు పండించే బీఆర్ఎస్ పార్టీ కావాలో, 3 గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో రైతులే నిర్ణయించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి రైతు వ్యతిరేక పార్టీనే, గత ప్రభుత్వాల హయాంలో వ్యవసాయం దండుగా కానీ కేసీఆర్ హయాంలో వ్యవసాయం పండుగల మారిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందని, పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి, ఆ పార్టీ నేతలకు వ్యవసాయం గురించి కనీస అవగాహన లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, జెడ్పీటీసీ చింతారెడ్డి చంద్రకళ సైదిరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, మండల ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



బీఎల్ఓల శిక్షణా కార్యక్రమం

- అర్‌డీఓ రాజేంద్ర కుమార్

నవతెలంగాణ - ఆత్మకూర్ ఎస్

ఓటరు నియోజకవర్గం పోలింగ్ బూత్ మారినప్పుడు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని సూర్యాపేట ఆర్డీవో రాజేంద్రకుమార్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన బీఎల్ఓల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓటు నమోదులో నవరణలో సరైన సూచనల మేరకు మార్పులు, చేర్పులు చేయాలనిసూచించారు. చనిపోయిన వారి ఓట్లను తప్పనిసరిగా తొలగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ పుష్ప డిప్యూటీ తాహసిల్దార్ లాలూ నాయక్ ,ఆర్ ఐ లు అంజయ్య ,రమేష్ ఇంద్ర కుమార్, ఎ తదితరులు పాల్గొన్నారు.



బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-అనంతగిరి

అనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామంలోని హైస్కూల్, ప్రాథమిక పాఠశాల 1, హరిజనవాడలోగల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, నోట్ పుస్తకాలు ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నారై కొల్లు శ్రీనివాసరావు సహకారంతో ఆశాజ్యోతి ఫౌండేషన్ బ్యాగులు, నోట్ పుస్తకాలు విద్యార్థులకు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు చలసాని శేఖర్ భావాసింగ్, సాంబశివరావు, కవితా కళాశాల ప్రిన్స్ పాల్ గద్దె రఘు, 6వవార్డు సభ్యురాలు కొల్లు స్వప్న సుబ్బారావు, కొల్లు సుబ్బారావు, దేవులపల్లి నాగరాజు, ఉపాధ్యాయులు శ్రీరాంవెంకట్ ,గోవిందరెడ్డి, గంటం రాంబాబు, జయమ్మ ,కరుణ, తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలోని ఉమామహేశ్వర స్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం దేవాలయ ప్రాంగణంలో మిర్యాలగూడ డివిజన్ ఇన్స్పెక్టర్ ఈ.రమేష్ వారితో ప్రమాణ స్వీకారం చేపించినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ.లక్ష్మణరావు తెలిపారు. చైర్మెన్‌గా యరబోలు అంకిరెడ్డి, ధర్మకర్తలుగా కందుల వరలక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, మాతంగి రమేష్, బానోత్ గాంధీ, తోడేటి గోవిందరాజు, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా నార్ల మహేష్ శర్మ అర్చకులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రయంలో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, జెడ్పిటిసి చింతారెడ్డి చంద్రకళ సైదిరెడ్డి, ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, సర్పంచ్ షేక్ అయేష అమీర్ సాబ్, ఎంపీటీసీ తోడేటి మహత్యం, మధిర సత్యనారాయణరెడ్డి, కందుల శ్రీనివాస్‌రెడ్డి, రామకోటిరెడ్డి, స్థల దాత మాజీ సర్పంచ్ పొదిల గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.



అవిశ్వాసంపై సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మెన్‌పై అవిశ్వాసం కోరుతూ వినతిపత్రం అందజేసినందున వెంటనే కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం కాంగ్రెస్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైస్ చైర్మెన్ నాగేశ్వరరావు మున్సిపాలిటీలో అవినీతికి పాల్పడుతున్నాడని, మెజార్టీ కౌన్సిలర్లు ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. వెంటనే సమావేశం ఏర్పాటు చేసి కౌన్సిలర్ల అభిప్రాయం మేరకు ముందుకు వెళ్లాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ , కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు వెలిదండ వీరారెడ్డి ఉన్నారు.

కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ -చివ్వెంల



తమ డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని గ్రామపంచాయతీ కార్మికులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 14 రోజుకు చేరుకుంది. వర్షంలో కూడా సమ్మెను కొనసాగిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది సాగర్, రాంబాబు, కృష్ణ నాయక్, మోహన్, సురేష్, నాగ, పూలమ్మ, ఈదయ్య గోపాల్, రాంబాబు, శంకర్, రవి, రాణి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి

నవ తెలంగాణ-సూర్యాపేట

రానున్న ఎన్నికల్లో సూర్యాపేట లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు.మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శనగాని రాంబాబు గౌడ్ తో పాటు పలువురు పటేల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి హైదరాబాద్ లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2004 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే క్రమంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వెనువెంటనే మొదటి సంతకం విద్యుత్తు బకాయిల రద్దు, 24 గంటల ఉచిత కరెంటు, ఒకే దఫాలో రైతు రుణమాఫీ అమలు చేశారని తెలిపారు. సూర్యాపేటలో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రెండు పర్యాయాలు సూర్యాపేట నుండి గెలిచి మంత్రి గా వ్యవహరిస్తున్న జగదీశ్వర్ రెడ్డి సూర్యాపేటకు చేసిందేమీ లేదన్నారు.చాలా సంవత్సరాలుగా ఆయన అనుచరులుగా ఉన్న వారు విసిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, నేరెళ్ల మధు గౌడ్, రాచకొండ దేవయ్య, గోపగాని గిరి గౌడ్, చౌదరి గోవర్ధన్, వెంకన్న, సురేష్ రాము, పిడమర్తి కళ్యాణ్ ,రవి, సైదులు, వివిధ వార్డులకు చెందిన 500



మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మున్సిపాలిటీ ఆస్తిని కాపాడాలని కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని పీర్ల చావడి ప్రాంతంలో గల మున్సిపాలిటీ ఆస్తిని కాపాడాలని కాలనీవాసులు ఆకుల రాము, కారింగుల వెంకన్న, కే.నరసింహారావు, రాగి రాజశేఖర్ మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 13 /20 నెంబర్ గల ఈ స్థలంలో గత 30 సంవత్సరాలుగా పీర్ల చావడి ప్రాంతానికి నీటిని సరఫరా చేసే మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ ఉండేదని, ఆ ట్యాంకు గత ఆరు సంవత్సరాల క్రితం మున్సిపాలిటీ అధికారులు శిధిలావస్థకు చేరిందని, వివిధ కారణాలతో ట్యాంక్‌ను కూల్చి వేశారన్నారని తెలిపారు. కొంతమంది వ్యక్తులు ఆ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయగా అడ్డుకున్నామని, మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేయగా వారు ఆ స్థలంలో మున్సిపాలిటీ కి సంబంధించిన బోర్డు ఏర్పాటు చేశారన్నారు. గత రాత్రి కొంతమంది వ్యక్తులు ఆ బోర్డును తొలగించడంతో తాము మున్సిపల్ వైస్ చైర్మెన్ నాగేశ్వరరావుకు, వార్డు కౌన్సిలర్లకు ఫిర్యాదు చేశామని చెప్పారు. ఈ స్థలాన్ని కాపాడాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ మతతత్వ కాషాయీకరణను వ్యతిరేకించాలి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్



దేశంలో బీజేపీ అనుసరిస్తున్న మతతత్వ కాషాయీకరణను దేశ ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, వక్తలు ఎస్.మధుకర్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులలో వారు పాల్గొని మాట్లాడారు. భారతదేశం అనాదికాలం నుండి కూడా భిన్న మతాలు సాంస్కృతులు, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, పద్ధతులతో కూడిన సమ్మిళితం అన్ని వర్గాలకు మతాలకు చెందిన ప్రజలు సోదర భావంతో మెరుగుతున్నారన్నారు. ప్రపంచంలో మరి ఎక్కడ కూడా లేని ఆచార వ్యవహారాలకు భారతదేశం నిలయమని, ఇటువంటి దేశంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కామన్ ఎజెండా పేరుతో అన్నివర్గాలకు ఆటంకం కలిగించాలని, విడదీయాలని చూస్తుందని, ఇది సరైన విధానం కాదని, దీని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర కాలంలో అన్ని మతాలవారు, కులాలవారు కలసి పోరాటం చేశారని, నేడు వారంతా కలిసి మెలిసి ఉంటున్నారని తెలిపారు. దేశ ఐక్యత కోసమే కమ్యూనిస్టులు మొదటి నుంచి కూడా కట్టుబడి పని చేస్తున్నారని చెప్పారు. కులం, వర్గం, వర్గ పోరాటాలు సామాజిక న్యాయం తదితర అంశాలపై సింగు నరసింహారావు మాట్లాడారు. బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాములు, రైతు సంఘం నాయకులు కంబాల శ్రీనివాస్, దేవర మల్లేశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, సృజన, పాలకూరి బాబు, ధనుంజయ నాయుడు, ఉస్తెల నారాయణ, మండవ వెంకటేశ్వర్లు, పాలకూరి బాబు, బద్దం కృష్ణారెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సోమయ్యకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ



నవ తెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం నవ తెలంగాణ విలేకరి నెల్లుట్ల రాజు తండ్రి సోమయ్య విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. బుధవారం తిరుమలగిరి మాజీ ఎంపీపీ, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్ పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కందుకూరు లక్ష్మయ్య, నాయకులు లింగాల సురేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాన్ని పరామర్శించిన కడియం రామచంద్రయ్య

తిరుమలగిరి మండలం నవ తెలంగాణ విలేకరి నెల్లుట్ల రాజు తండ్రి సోమయ్య విద్యుత్ షాక్ కు గురై మరణించారు. ఈ మేరకు బిజేపి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ నాయకులు వడ్డానం యతిరాజు రావు, భూతం చలం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం 'ఆల్ బెండజోల్'

- మండల వైద్యాధికారి డాక్టర్ సన



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోలు మాత్రలను వేయించాలని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ సన కోరారు. జులై 20 జాతీయ నులిపురుగుల వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ సన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండల వ్యాప్తంగా 48 అంగన్వాడీ స్కూళ్లలోనూ 33 ప్రభుత్వ పాఠశాలలు, 15 ప్రైవేట్ పాఠశాలలు, 3జూనియర్ కళాశాల నందు 11,473 మంది ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలు మింగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ పద్మ, పీహెచ్ఎన్ నూర్జహాన్, హెచ్ఈఓ ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి, శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి మొక్కల పంపిణీ

నవతెలంగాణ-పాలకీడు



మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని, సర్పంచ్ భోగాల వీరారెడ్డి అధ్యక్షతన చేపట్టారు. బుధవారం గ్రామంలో 400 పైగా నిమ్మ, జామ, పూల మొక్కలను ప్రజలకు అందించినట్లు కార్యదర్శి బాబు తెలిపారు. గ్రామపంచాయతీ అందించిన హైబ్రిడ్ మొక్కల పెంపకంపై శ్రద్ధ వహించాలని గ్రామస్తులకు కార్యదర్శి సూచించారు. వివిధ రకాలకు చెందిన 1000కి పైగా మొక్కలను గ్రామస్తులకు అందించడంతోపాటు, అవెన్యూ ప్లాంటేషన్, కాళీ ప్రదేశాల్లో 1500 మొక్కలు ఇప్పటికే నాటామని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారం కార్యక్రమానికి గ్రామస్తులు సహకరించాలని, పండ్లు, పూల మొక్కలను గృహ నివాసంలో పెంచి ఫలాలను పొందాలని సర్పంచ్ స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

20న రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-సూర్యాపేట

మహాత్మా గాంధీ యూనివర్సిటీ విధి విధానాలపై ఈ నెల 20 న జిల్లా కేంద్రంలోని సాయి గౌతమి జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ తెలిపారు. బుధవారం స్థానిక వీఎన్‌భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనివర్సిటీ అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. సెమిస్టర్లు, పరీక్షల నిర్వహణ, ఫీజులు, పరీక్ష పత్రాల మూల్యంకనలో అనేక లోపాలు జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశానికి విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు, యాజమాన్యాలు, మేధావులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్, వినయ్, ఉజ్వల్, సుమన్, శ్రీను, నాని, వేణు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ అధ్వర్యంలో బైక్ ర్యాలీ



తిరుమలగిరి :తిరుమలగిరి మండల కేంద్రంలో బుధవారం ఐక్య ఉపాధ్యాయ పోరాట కమిటీ మండల ఇంఛార్జి జి.ఆనంద భాస్కర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని,నూతన పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమయ్య, సిహెచ్. సోమయ్య,యాదయ్య, అంజయ్య, ఎల్లయ్య,వి.ఎల్.ఎన్ చారి, నాగు,వీరు, నాగేశ్వరరావు,నాగయ్య ,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రిభువనగిరి
4
గురువారం 20 జులై 2023

శ్రీనవభారత్ కళాశాలలో జాబ్‌మేళా

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని శ్రీ నవ భారత్ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో టీఏఎస్‌కే, శ్రీ నవభారత్ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళా లో టెక్ మహేంద్ర కాల్ ఫర్ జాబ్స్ , ఐసీఐసీ బ్యాంక్, ఎస్‌బిఐటీ వంటి మల్టీనేషనల్ కంపెనీల ప్రతినిధుల ఆధ్వర్యంలో 180 మంది విద్యార్థులు, స్థానిక నిరుద్యోగులు పాల్గొన్నారు. 52 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. శ్రీ నవభారత్ కళాశాల విద్యార్థులు గతం లో టీఏఎస్‌కే ద్వారా ట్రెనింగ్ పూర్తి చేయడం తో ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు. సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ మేనేజర్ జి. సుధీర్, తులసి, వైస్ ప్రిన్సిపాల్ ఎల్లేష్ అధ్యాపకులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌గా భాస్కర్ రావు బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా భాస్కర్ రావు బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు కలెక్టర్ పమేలా సత్పని, బదిలీ అయిన జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు భాస్కర్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్ , చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఉపేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

యాదాద్రిభువనగిరి జిల్లాలో
వరి, పత్తి పంటలకే ప్రాధాన్యత



నవతెలంగాణ- భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో వరి, పత్తి పంటలకే రైతులు ప్రాధాన్యత ఇస్తున్నారు.నిరంతర విద్యుత్తు నీటి సౌకర్యం మెరుగుదల ఉండడంతో వరి ధాన్యం పంట వేస్తుండగా జిల్లాలో నల్లరేగడి భూములు అధికంగా ఉండడంతో తెల్ల బంగారంగా పిలువబడే పత్తి పంటల వైపు రైతులు మొగ్గుచూపుతున్నారు. సుమారు 10 సంవత్సరాల క్రితం ఈ జిల్లాలో వరి పత్తి పంటతో పాటు జొన్నలు కందులు సజ్జలు పెసర్లు పంట పంటల సాగు అధికంగా ఉండేది జిల్లాలోని 17 మండలాలలో ఒకటి రెండు మండలాల్లో ఆరుతడి పంటల సాగు నమాత్రంగా కొనసాగుతుంది ప్రభుత్వం ఆరుతడి పంటలు వేయాలని కోరుతున్న జిల్లాలో రైతులు మొగ్గుచూపడం లేదు భువనగిరి బొమ్మలరామారం మండలంలో అధికంగా కూరగాయల సాగు కూడా జరిగేది ప్రస్తుతం ఆ ప్రాంతాలలో వరి, పత్తి సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు.

వర్షాలు సకాలంలో రాకున్నా గత సీజన్లో జిల్లాలో నాలుగు లక్షల 50 వేల ఎకరాలు వరి, పత్తి ఇతర పంటలను వేశారు. ప్రస్తుతం నాలుగు లక్షల 55 ఎకరాలలో సాగు అయ్యే అవకాశం ఉంది.

పాలీహౌస్‌లో సాగు

జిల్లాలో కూరగాయల సాగు పాలీహౌస్ హరితగృహాల్లో చేస్తున్నారు. టమాట ,బెండకాయ, బీరకాయ, ఆకుకూరలను అధికంగా పెంచుతున్నారు. తుర్కపల్లి మండలం నాగాయపల్లి, గోపాలపురం, పుట్టగూడెం, చిన్న లక్ష్మాపురంలో బంతి సాగు చేస్తుండగా రాజాపేట మండలంలో గులాబి జరబరా కార్నేషన్ పూలను సాగు చేస్తున్నారు.

ఆరుతడి పంటలను వేయండి
జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ



ప్రభుత్వ సూచనల మేరకు రైతులు జిల్లాలో ఆరుతడి పంటలు ముఖ్యంగా కంది, పత్తి పంటలు వేయాలి. చిరుధాన్యాలకు నేడు మార్కెట్లో అధిక ధర లభిస్తుంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు గ్రామాల్లో కొంతమంది నాణ్యమైన విత్తనాలు అంటూ ప్రభుత్వం నిషేధించిన హెచ్‌డి పత్తి విత్తనాలను అమ్ముతున్నారు. దీనిపై వ్యవసాయ అధికారులు దృష్టి సారించినా వారికి అంతు దొరకకుండా అమ్మకాలు చేస్తున్నారు. ఇటీవల చేసిన దాడులలో ఆలేరులో 9 కిలోల నిషేధించిన పత్తి విత్తనాలు ,చౌటుప్పల్ మండలంలో 22 క్వింటళ్ల హెచ్‌డి పత్తి విత్తనాలను పట్టుకొని కేసులు నమోదు చేశాం.

పేదల మనిషి వినోద్ రెడ్డి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

దోడ వినోద్ రెడ్డి చివరి వరకు పేద ప్రజలు,ఎర్ర జెండా అభివృద్ధి కోసం నిరంతరం పని చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు.బుధవారం మండలంలోని గుజ్జ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు,ఎంపీటీసీ దోడ వినోద్ రెడ్డి సంతాప సభ మండల కార్యదర్శి దొడ యాది రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ వినోద్ రెడ్డి అనారోగ్యంతో అకాలంగా మృతి చెందడం పార్టీకి,ప్రజా ఉద్యమానికి ఆయన కుటుంబానికి తీరని లోటన్నారు. వినోద్ రెడ్డి ఇతర పార్టీల వారు ఎన్ని ప్రలోభాలకు గురి చేయాలని చూసినా చివరి వరకు ఆదర్శ కమ్యూనిస్టుగానే బతికారన్నారు. 1986లో డీవైఎఫ్ఐ లో



చేరి 1992లో డీవైఎఫ్ఐ మండల కమిటీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి పార్టీ సభ్యునిగా పని చేశారన్నారు.గుజ్జ గ్రామ శాఖ కార్యదర్శిగా ప్రజలకు సేవలు అందిస్తూనే గుజ్జ ఎంపీటీసీగా ఎన్నికయ్యారన్నారు. ప్రజా ప్రతినిధిగా గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు వివరించారు.ఆయన ఆశయాలను పార్టీ ఎప్పటికీ మరువదన్నారు.మరిన్ని ప్రజా ఉద్యమాల ద్వారానే వినోద్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామన్నారు.అంతకుముందు వినోద్‌రెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడారు.ఈ సంతాప సభలో నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,దోనూరి నర్సిరెడ్డి, మాటూరి బాలరాజు, కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, పుట్టపాక ఎంపీటీసీ మర్రి వసంత, నాయకులు జి.శ్రీనివాసచారి,చాడ నరసింహ, బొమ్మగాని శంకరయ్య, ఎలమందారావు, ఉప సర్పంచ్ వెలిజాల గోపిక సుందరయ్య, పిట్టరాములు, ఉప్పలపల్లి బాలకృష్ణ, దొంతగోని అమరేందర్, సత్తిరెడ్డి కుటుంబ సభ్యులు రాకేష్ రెడ్డి ,నవ్య పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కేసీఆర్

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య మండిపడ్డారు. బుధవారం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 లో రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానన్న కేసీఆర్ రుణమాఫీ ఊసే లేదని గుర్తు చేశారు. రైతులకు సబ్సిడీ పరికరాలు రెండుసార్లు అధికారంలోకి వచ్చాక ఇంతవరకు ఇవ్వలేదని తెలిపారు. రుణమాఫీ చేయకుండా రైతుబంధు ఇస్తూ వడ్డీలకే రైతుబంధు కడుతున్నారని తెలిపారు .తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చి 5 లక్షల కోట్ల అప్పు చేశారన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే రైతుల రక్తం తాగడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంగ మల్ల అశోక్ ,టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మాజీ ఎంపిటిసి కట్టగుమ్మల సాగర్ రెడ్డి ,జైనోద్దీన్ ,మాజీ సర్పంచ్ కూల



నర్సింలు ,నాయకులు కందడి ప్రకాష్ రెడ్డి ,సిరిగిరి సారయ్య ,మోతే వెంకటేష్ ,పోరెల్ల సతీష్ ,మార్కు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేస్తూ బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఎన్ఎస్‌యుఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో చండూరు సభలో సీఎం కేసీఆర్ చౌటుప్పల్ పట్టణకేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సైతం చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని నాయకులు హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్నారని, కళాశాలను మాత్రం ఏర్పాటుచేయలేదని విమర్శించారు. తక్షణమే డిగ్రీ కళాశాల ఏర్పాటుకు పనులు ప్రారంభించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, శ్రావణ్, దిలీప్, శివ, శ్రీధర్, సాయి, చిరు, ముజాహిద్, శ్రీనివాస్‌నాయక్, ఓంకార్, ప్రకాశ్, వినయ్, అభిలాష్, భరత్ పాల్గొన్నారు.

7వవార్డులో సీసీ రోడ్లు వేయాలి

- సీపీఐ(ఎం)పట్టణ కార్యదర్శి గాదె నరేందర్

నవతెలంగాణ- రామన్నపేట



బురదమయంగా మరి నడవలేని స్థితిలో ఉన్న మండల కేంద్రంలోని ఏడవ వార్డులో తక్షణమే సీసీ రోడ్లు నిర్మించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఏడవ వార్డులో ఆ పార్టీ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మించి, ప్రజా సమస్య పరిష్కరించాలని సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడవ వార్డులో జినుక రాములు ఇంటి నుండి ఎనుగుల నాగప్ప, కరుణాకర్ ఇంటి నుండి మురళి ఇంటి వరకు వీరమళ్ళ ఎల్లమ్మ ఇంటి నుండి బండారు యాదగిరి ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం లేకపోవడంతో వర్షం వస్తే బురదమయంగా మారి నీరు నిల్చి పోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. నాయకుల ఆర్థిక అభివృద్ధి కోసం, జన జీవనం, సంచారం లేని ప్రాంతాల్లో సీసీరోడ్లు నిర్మాణం చేస్తూ అవసరం ఉన్న దగ్గర వేయడం లేదని ఆరోపించారు. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే వార్డు ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ శాఖ సహాయ కార్యదర్శి బావండ్లపల్లి సత్యం, మునికుంట్ల లెనిన్, పర్వ సుదర్శన్, రాసాల రమేష్, బోళ్ళ వెంకన్న, యాదగిరి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ -వలిగొండ రూరల్

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం ప్రొద్దుటూరులోని రైతు వేదికలో ఆయన మాట్లాడుతూ



ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నారనానరు. సంవత్సరానికి పంట పెట్టుబడికి ఎకరానికి 10వేల సాయం అందజేస్తున్నారని, రైతులకు రైతు బీమా లాంటి పథకాలు ఎన్నో అందించి రైతులను రాజుగా చేయడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కనీసం నిరంతరం విద్యుత్తు మూడు,నాలుగు గంటలు కూడా ఉండేది కాదని, రైతులకు పెట్టుబడి కోసం అప్పులు చేసి పండించిన పంటను దళారులకు అమ్ముకొని నష్టపోయే వారన్నారు. అప్పులు తీరక ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి ఉండేదని తెలిపారు.. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధర కొనుగోలు చేసి రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తుందన్నారు. కేసీఆర్ మాటల మనిషి కాదని చేతల మనిషని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, రైతు మండల కోఆర్డినేటర్ పడమటి మమత,గరిసె నరసమ్మ, సుర్కంటి వెంకట్ రెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, మోటె నరసింహ, మొగుళ్ళ శ్రీనివాస్, బొడ్డుపల్లి ఉమా,పబ్బు నరసింహ వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

14వ రోజుకు చేరిన సమ్మె



నవతెలంగాణ -చౌటుప్పల్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె బుధవారం 14వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామ ప్రజల సంరక్షణకు నిత్యం పాటుపడే గ్రామ పంచాయతీ కార్మికులు రోడ్డెక్కి సమ్మె చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ప్రతిరోజూ గ్రామాల్లో వెట్టిచాకిరి చేస్తూ ఉద్యోగ భద్రత లేకుండా కాలం వెల్లదీస్తున్నారని పేర్కొన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ప్రమాదవశాత్తు చనిపోతే పది లక్షల రూపాయల భీమా వర్తింపచేయాలన్నారు. రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చల్లని గాలులతో ఇబ్బందులు పడుతూ సమ్మె నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమ్మెలో మాంద్ర శ్రీను, గరిసె శంకర్, గుడ్డేటి పాపయ్య, వెల్మర్తి నర్సింహా, ఎర్ర రాజు, శివాజీ, నవ్య, మారమ్మ, జంగమ్మ, రమేశ్, బిక్షపతి పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : మండల కేంద్రంలో శివ సాయి ఫంక్షన్ హాల్లో బుధవారం గ్రామపంచాయతీ జేఏసీ ఉద్యోగుల నిరసన దీక్షలకు మద్దతుగా సీపీఐ(ఎం), కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులకు రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్,జేఏసీ నాయకులు వడ్డెబోయిన వెంకటేశం,నాయకులు తుమ్మల నరసయ్య,సామ రాంరెడ్డి, సిర్పంగి స్వామి, కవిడే సురేష్,ఎస్.కె రసూల్, పాశం సత్తిరెడ్డి,కంకాల కిష్టయ్య,బోళ్ల శ్రీనివాస్, కాసుల వెంకన్న,రాములు, పల్లెర్ల సుధాకర్, కొండూరు సాయి గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య మద్దతు తెలిపారు. వారికి ఆర్థిక సహాయం అందజేశారు. అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ అశోక్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు టౌన్ అధ్యక్షుడు ఏజాస్, నాయకులు సాగర్ రెడ్డి ఉప్పలయ్య ప్రకాశ్ రెడ్డి నర్సింలు జైనుద్దీన్ సారయ్య వివిధ గ్రామాల,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో గతంతో పోల్చితే మెరుగైన అభివృద్ధి



- మరో 1100 దళితబంధు యూనిట్లకు లబ్దిదారుల ఎంపిక
- నెలాఖరు వరకు 300 మందికి రూ.లక్ష బీసీ లోన్లు
- తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

నవతెలంగాణ-మోత్కూరు

తుంగతుర్తి నియోజకవర్గంలో గతంతో పోల్చితే ఎంతో మెరుగైన అభివృద్ధి జరిగిందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివిధ శాఖలపై సమీక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 2014లో ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు చూసుకుంటే అభివృద్ధిలో గొప్ప మార్పు జరిగి ఆనందంగా ఉందని, గతంలో ఏ ఊరికి వెళ్లినా, ఏ అధికారితో మాట్లాడినా అభివృద్ధి కార్యక్రమాలైనా, సంక్షేమ పథకాల్లోనైనా ఎన్నో సమస్యలు ఉండేవని, వాటన్నింటిని అధిగమించి చేసిన అభివృద్ధి అయినా,సంక్షేమ పథకాల అమలైనా ప్రజల కండ్ల ముందు కనిపిస్తుందన్నారు. నియోజకవర్గం మొత్తం అద్దంలా మారిందని చెప్పను గాని గతంతో పోల్చితే మెరుగైన అభివృద్ధి మాత్రం జరిగిందన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ ఏర్పాటు, మండలంలో చూసినా అభివృద్ధి కనిపిస్తుందన్నారు. గ్రామాలకు, మండలాలకు రోడ్లు ఎంతో అభివృద్ధి చెందాయని, నూతనంగా మరో హైవే పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. దళితబంధు పథకంలో తిరుమలగిరి మండలంలో మొత్తం లబ్ధిదారులకు దళితబంధు ఇచ్చామని, నియోజకవర్గంలో మరికొంత మంది లబ్దిదారులను ఎంపిక చేసేందుకు సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి1100 యూనిట్లు మంజూరు చేశారని, అందుకోసం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కూడాజరుగుతుందన్నారు. బీసీల్లో 14 కులాలతో పాటు ఎంబీసీని కూడా తీసుకుని 15 కులాల లబ్దిదారులకు సీఎం కేసీఆర్ రూ.లక్ష లోన్ మళ్లీ చెల్లించాల్సిన అవసరం లేకుండా ఇస్తామని ప్రకటించారని, నియోజకవర్గానికి 300 మంది లబ్దిదారులకు ఇచ్చేందుకు ఈ నెలాఖరకు వరకు ఎంపిక చేసి ఇస్తామని తెలిపారు. గృహలక్ష్మీ కింద ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇండ్లు కట్టుకోవడానికి మహిళల పేరున రూ.3 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీలో కూడా యాదాద్రి జిల్లాలో 17 వేల యూనిట్లు, నల్లగొండ జిల్లాలో 35 వేలు, సూర్యాపేట జిల్లాలో 25 వేల యూనిట్లు ఇస్తారని, కొత్తగా దరఖాస్తు చేసిన వారికి కాకుండా గతంలో లిస్టుల్లో మిగిలిపోయిన లబ్దిదారులకే ఇస్తామని తెలిపారు.దాచారం, పనకబండ పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నా సరిపడా టీచర్లు లేరని, టీచర్ల సంఖ్య పెంచాలని సర్పంచులు అండెం రజిత, బత్తిని తిరుమలేష్ కోరగా సర్దుబాటు చేయాలని ఎంఈవోను ఆదేశించారు. పాలడుగు చెరువు సైడ్ వాల్ నిర్మాణానికి రూ.1.50 లక్షలతో టెండర్ పూర్తయిన తర్వాత రద్దయ్యిందని సర్పంచ్ మరిపెల్లియాదయ్య తెలుపగా తన ఫండ్స్ నుంచి తిరిగి మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు ఎమ్మెల్యే కిశోర్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన బండ చిలకమ్మ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ మారయ్య,ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, సర్పంచులు రాంపాక నాగయ్య, మరిపెల్లి యాదయ్య, పేలపూడి మధు, బత్తిని తిరుమలేష్, దండెబోయిన మల్లేష్, పైళ్ల విజయ, అండెం రజిత, ఎలుగు శోభ, ఏవో స్వప్న, హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా, సీడీపీవో జ్యోత్స్న, వెటర్నరీ ఏడీ మోతీలాల్, ఏపీవో కరుణాకర్, ఏపీఎంవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు మండలంలో బెల్ట్ షాపులు లేవట...

మోత్కూరు మండలంలో బెల్ట్ షాపులు లేవంట. ఇదే నిజం. నమ్మాలి మరి. ఇది ఎవరో చెప్పింది కాదు... అధికారికంగా ఎక్సైజ్ శాఖ ఎస్ఐ జె.రాంబాబు మండల సభలో చెప్పారు. మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖలపై సమీక్ష సందర్భంగా ఆ శాఖపై సమీక్ష రాగా ఎక్సైజ్ ఎస్ఐ రాంబాబు మాశాఖపై నివేదిక ఇవ్వడానికి ఏం ఉంటుందన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల సంగతేంటని పలువురు సభ్యులు అడగ్గా మండలంలో బెల్ట్ షాపులు లేవంటూ ముగించారు.



రైతును రాజు చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే గొంగడి సునీత
- రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ -బొమ్మలరామరం

రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చీకటిమామిడి రైతు వేదికలో ఏర్పాటు చేసి మూడు గంటల కరెంటు కావాలా.. మూడు పంటలు కావాలా రైతులతో చర్చ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేకి అని అన్నారు. 24 గంటల కరెంట్ తో సంవత్సరంలో రైతులు మూడు పంటలు పండించారని తెలిపారు.ఆ విలువ రేవంత్ రెడ్డికి ఏం తెలుసని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటలు కరెంట్ అందిస్తే.. రేవంత్ రెడ్డి కేవలం మూడు గంటలు కరెంటు చాలు అనడం మూర?త్వమని అన్నారు.వచ్చే ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి తమ ఓటుతో తగిన బుద్ధి చెప్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, సింగల్ విండో చైర్మన్ బాల నరసింహ, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, సర్పంచ్ మచ్చ వసంత శ్రీనివాస్ గౌడ్, బీరప్ప, దామోదర్ గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు, బేద్య నాయక్, ఈశ్వర్ యాదవ్, ఈశ్వర్ గౌడ్, రమేష్ గౌడ్, భరత్, రాజేష్ గౌడ్, రాజు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీగంధం సాగుపై అవగాహన



నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లోని అటవీ వ్యవసాయ విభాగం శాస్త్రవేత్తలు గంధం సాగు పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన శ్రీ గంధం మొక్కలు, తాడిపత్రాలను కుల్ఫీలు అందజేశారు వ్యవసాయ పద్ధతుల వలన లాభాలను అధిక ఆదాయం పొందే పద్ధతి గూర్చి తెలిపారు. డాక్టర్ చైతన్య మాట్లాడుతూ శ్రీగంధం సాగుకు అనుకూలమైన భూమి నారుమడి పెంపకం పంట దిగుబడి విధానంపై అవగాహన కల్పించారు. జిల్లా ప్రధాన శాస్త్రవేత్త అనిల్ కుమార్ మధు శేఖర్ మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,మండల వ్యవసాయ అధికారి పద్మజ, ప్రధాన శాస్త్రవేత్త రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, నాగరాజు, రమేష్ ,మల్లేష్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ- రామన్నపేట

నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి, విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా, మండల నాయకులు కంచి రవికుమార్, వెంకట్ రెడ్డి, బోయ రాములు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో (యూఎస్ పిసి) ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి, అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, పిఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటుచేసి, ఐ ఆర్ ప్రకటించాలని వారు కోరారు. కోర్టు కేసులు తొందరగా పరిష్కరింపజేసి బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాలని, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం వర్తింపజేయాలని, హెల్త్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ పోరాట కమిటీ నాయకులు సిలివేరు అనిల్ కుమార్, లింగయ్య, కట్ట మల్లయ్య, శేఖరయ్య, లలిత, శ్రీవాణి, శ్రీదేవి, పుష్పావతి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన మోత్కుపల్లి జ్యోతిప్రవీణ్‌ను బుధవారం స్థానిక గెస్ట్‌హౌస్‌లో ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జి. మల్లేష్ , బి. నాగరాజు, ఎస్. స్వామి, మాజీ ఎంపీటీసీ బాకీ ఆనందం, బి. శ్రీను, కె. స్వామి, ఆర్ సిద్ధులు, బి. సంసన్, ఎ. సుధాకర్, ఎం. కృష్ణ, బి.మురళి, తిరుమలేష్, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణంలోని భారత్ నగర్ కాలనీకి చెందిన కటకం ఉప్పలమ్మ అనారోగ్యంతో మరణించడంతో, బుధవారం పద్మశాలి చేయూత సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.50 కిలోల బియ్యం తక్షణ సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం చేయుత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి , చిక్క శ్రావణ్ కుమార్, వంగరి శివకుమార్, వెంకటేష, రమేష్, వెంకటేష్, బాలరాజు, సోమరాజు, దయాకర్, బాలరాజు పాల్గొన్నారు.

మాటూరి శంకరయ్య మృతి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి, బుదవారం చెందిన మాటూరి బాలయ్య తండ్రి మాటూరి శంకరయ్య మృతిచెందాడు. బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళర్పించారు. అర్పించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గ్రామ సర్పంచ్ సరిత మల్లారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీశైలం యాదవ్ ఎంపిటిసి ఐలయ్య, బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సున్నం లక్ష్మయ్య కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సొంతగూటికి పొట్టోళ్ల శ్యామ్ గౌడ్

నవతెలంగాణ- బీబీనగర్

మునుగోడు ఎన్నికల సమయంలో తన రాజకీయ గురువు కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీ తీర్థం పుచ్చుకున్న కొద్ది రోజుల కే పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ తన అనచరబలగంతో బీజేపీలో చేరాడు. దీంతో శ్యామ్ గౌడ్ పార్టీ లో కోత్త కావడంతో సీనియర్ల నుంచి తనక తగిన గుర్తింపు రాక పోవడంతో బుధవారం హైదరాబాదులోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో జరిగిన టికాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో శ్యామ్ గౌడ్ చేరారు. ఆయనకు రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం స్థానిక మీడియాతో శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ తనతోపాటు పార్టీ మారిన కార్యకర్తలు తన అనుచరులు తో పాటు రాఘవపురం సర్పంచ్, ఉపసర్పంచ్ లు కూడా కాంగ్రెస్‌లో చేరుతారని తెలిపారు.

లోతట్టు కాలనీల పరిశీలన

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరులో అకాల వర్షాలు పడుతున్న నేపథ్యంలో లోతట్టు కాలనీలను, పాలక సంఘం చైర్మెన్ మున్సిపల్ వి. శంకరయ్య , మున్సిపల్ కమిషనర్ చక్రపాణిలు వార్డులను పరిశీలించారు. వర్షాలకు ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం వివిధ కాలనీలో అధికారులను వెంట తీసుకుని పరిశీలించరు.
ఈ కార్యక్రమం లో శ్రవణ్, అంజన్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఉచిత కరెంట్ ప్రతిపాదన హర్షణీయం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

తెలంగాణ ప్రజల ఎజెండా అనే అంశంపై ఏర్పాటుచేసిన చర్చావేదికలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, డాక్టర్ కుడుదుల నగేష్ చేనేత కార్మికులకు ఉచిత కరెంట్ ప్రతిపాదన తీసుకురావడం హర్షనీయమని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత కళాకారులకు మూడు నెలలు గిరాకీ ఉంటే, మూడు నెలలు పస్తులు ఉండే పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఉచితంగా కరెంట్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

ఎలక్ట్రాన్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శిగా విశ్వనాథం

ఆలేరురూరల్:తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఎలక్ట్రాన్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన బైరి విశ్వనాథం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ జిల్లా బాధ్యతగా కల్పించిన వారికి రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు, జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

అభివృద్ధి కోసమే పార్టీ మారితే ఆసుపత్రి దుస్థితి ఇలా ఎందుకుంది

- ఎమ్మెల్యే గారు ఆసుపత్రిని పట్టించుకోండి
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా

నవతెలంగాణ -రామన్నపేట



నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో మారానని పదేపదే అంటున్నా ఎమ్మెల్యే చిరుమర్తి గారు అదే నిజమైతే రామన్నపేట ప్రభుత్వాసుపత్రి దుస్థితి ఎందుకు ఇలా ఉందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ యాతాకుల అంజయ్య ప్రశ్నించారు. టిడిపి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిని పరిశీలించారు. అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 సంవత్సరంలో నిర్మించిన ఈ ప్రభుత్వ ఆసుపత్రి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. నూతన భవనాన్ని వెంటనే నిర్మించి, వంద పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. 20 మంది డాక్టర్లు సేవలందించాల్సిన ఈ ఆసుపత్రిలో కేవలం 4 గురు డాక్టర్ల తో నెట్టుకు రావడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర రైతు నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, రామన్నపేట మండలశాఖ అధ్యక్షులు నీల యాదయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగుయువత మీర్జా ఫజల్ బేగ్, పార్టీమండల కార్యదర్శి రాపోలు బలరాములు, బి.సి సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం, మండల ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, పట్టణ అధ్యక్షులు దిండిగా రాములు, నాయకులు కొండ భీమయ్య, సాయని శేఖర్, కుర్మ మహేందర్, పోచబోయిన మల్లేశం, తాటి పాముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్ల సన్నాహక సమావేశం



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ల సన్నాహక సమావేశం బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మెన్ పో రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మార్కెట్ అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాల గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. రబీ ,ఖరీఫ్ సీజన్లో వచ్చే పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు ఇల్లెందుల మల్లేశం, ఇమ్మడి రాంరెడ్డి, ఫాశికంటి శ్రీనివాస్, ఎసిరెడ్డి.మహేందర్ రెడ్డి,కుండే సంపత్ ,పత్తి వెంకటేష్, శ్రీశైలం ,వెంకటేష్, నాగరాజు,బాలరాజు, మూతిరాం, అశోక్, సత్యనారాయణ, మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో వర్షం

నవతెలంగాణ- భువనగిరి

భువనగిరి జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. నారాయణపురం మండలం జనగామ గ్రామంలో 27.4 మిల్లీమీటర్ల బొమ్మలరామారం మండలంలో 22.8 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా ముసురుతో కూడిన వర్షం రావడంతో ప్రజలకు ముఖ్యంగా చిరు వ్యాపారులకు ఇబ్బందులు కలగాయి. ఈ వర్షంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆలేరుటౌన్ : ర్ పట్టణంలో ఆదివారం రాత్రి నుండి సోమవారం, మంగళవారం ,బుధవారం ఎడతెరిపి లేకుండా ముసురు కురుస్తుంది. పాత గోడలు కూలిపోయాయి. లోతట్టు ప్రాంతాలైన పెద్దమ్మ వాడ , రంగనాయకుల వీధి, కుమ్మరివాడ హలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గత నాలుగు రోజుల నుండి వర్షాలు కురుస్తుండడంతో అధికారులు ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలాసపతి కోరారు. వర్షం కారణంగా ఇండ్లల్లో నుండి ప్రజలు బయటికి వెళ్లలేకపోతున్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరిరూరల్ :ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆవిష్కరణల ద్వారా తమలోని సృజనాత్మకతను వెలికితీసే ఈ కార్యక్రమం ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.జిల్లాలో అన్ని రంగాలలోని ప్రజల నుండి వాట్సప్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని, గ్రామాలలో, పట్టణాలలో ఉండే అన్ని రంగాలు, వర్గాల నుండి ఆవిష్కరణలు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఆవిష్కర్త పేరు, వయస్సు, ఫొటో, వృత్తి, గ్రామం, మండలం, జిల్లా, ఆవిష్కరణ పేరు, ఆవిష్కర గురించి 6 వాక్యాలు, 4 చిత్రాలు ,2 నిమిషాల వీడియోను 9100678543 అనే నెంబరుకు వాట్సప్ ద్వారా వచ్చే ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపిక అయిన ఆవిష్కరణలను జిల్లాలో ఆగస్టు 15 న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వాటిని ప్రదర్శించే అవకాశం ఉంటుందని, మరిన్ని వివరాలకు ఈ-జిల్లా మేనేజర్ నెంబర్ 7995016042 ను సంప్రదించాలని కోరారు.

విశ్వరూప మహా సభను విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట రూరల్:ఈ నెల 21నఆలేరు లో జరిగే యాదాద్రి జిల్లా విస్తృత స్థాయి సమావేశం, ఆగస్టు 2వ వారం జరిగే మాదిగల విశ్వరూప మహా సభను విజయవంతం చేయాలని యాదాద్రి జిల్లా ఇన్‌చార్జిలు వేల్పుల సూరన్న, రవి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద శంకర్ మాదిగ, బూడిద జానీ మాదిగ ఆధ్వర్యంలో పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎం ఆర్ టౌన్ కన్వీనర్ గా ఆకారపు లక్ష్మి నారాయణను ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్ అనుబంధ నాయకులు పాల్గొన్నారు.

స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలి

ఆలేరుటౌన్ : ప్రభుత్వ పాటశాల లో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బీర్ల ఐలయ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు. స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో నిరాహారదీక్షలు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నాయని, ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని పేర్కొన్నారు. స్వీపర్లకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలని కోరారు.

బీటీ రోడ్డు పూర్తి చేయాలి

నవతెలంగాణ - అడ్డగూడూర్

అడ్డగూడూరు నుండి కోటమర్తికి మంజూరైన అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డును తక్షణమే పూర్తిచేయాలని సీపీఐ(ఎం) మండల మాజీ కార్యదర్శి, సీనియర్ నాయకులు వల్లంబట్ల శ్రీనివాస రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ : అడ్డగూడూరు నుండి కోటమర్తి బీటీ రోడ్డు మంజూరై దాదాపు 8 నెలల కావస్తున్నప్పటికీ అసంపూర్తితో రోడ్డుపైన మట్టి కుప్పలు పోయడంతో వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాహనదారులు జారిపడి గాయాలపాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే అసంపూర్తితో ఉన్న బీటీ రోడ్డును పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జిల్లా స్వామి , భూపతి నాగరాజు, పడాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



రుణమాఫీ చేయాలని ధర్నా

నవతెలంగాణ- భువనగిరిరూరల్

సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట బీజేపీ జిల్లా కిషోర్ మోర్చా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలోకిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ,కార్యవర్గ సభ్యులు పట్నం శ్రీనివాస్, సత్యనారాయణ, పకీర్ రాజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉమాశంకర్, జిల్లాప్రధాన కార్యదర్శి బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు మంద నరసింహ, తాళ్ల భాస్కర్ రెడ్డి, కార్యదర్శులు మల్లేష్ బొల్లు నరసింహ భువనగిరి 21 వ వార్డు కౌన్సిలర్ విజయకుమార్ పట్నం కపిల్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ నాయకుల చిత్రపటాలు అందజేత

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని ఎన్నారం గ్రామ మండల ప్రాథమిక పాఠశాల కు రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి బండమీది హర్ష పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు అశోక్ ,రాణి బుధవారం వెయ్యి రూపాయల విలువచేసే జాతీయ నాయకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్వేపల్లి రాధాకృష్ణ, తెలంగాణ తల్లి, జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొజ్జ రాజగోపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

భువనగిరి రూరల్ :మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన గంగాదేవి వెంకటేష్‌కు రూ.29వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాట్స్ సభ్యులు వాలందస్ పరమేష్ కుమార్ పాల్గొన్నారు.

దేవాలయ చైర్మెన్‌కు మాతృవియోగం

నవతెలంగాణ -అర్వపల్లి

మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్ తల్లి చిల్లంచర్ల మేఘమాల (60) అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబం పరామర్శించారు. అదేవిధంగా బైరబోయిన సునీత రామలింగయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, దేవాలయ ఏఈఓ శ్రీనివాసరెడ్డి అంకిరెడ్డి యాదగిరి ఉన్నారు.

సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా శ్రవణ్‌యాదవ్

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని పెదవీడుకు చెందిన శ్రవణ్ యాదవ్‌ను తెలంగాణ యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేట్‌గా తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివసేనారెడ్డి నియమించినట్లు బుధవారం శ్రవణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చారని, పార్టీ బలోపేతానికి తను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

అవిశ్వాసంపై సమావేశం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపల్ వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నాడని అవినీతికి పాల్పడుతున్నాడని ఆయనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కస్తాల శ్రావణ్ కుమార్, కోతి సంపత్‌రెడ్డి, వెలిదండ వీరారెడ్డిలు తెలిపారు.

వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఉస్మానియా మసీద్ వక్ఫ్ షాపింగ్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న అవకతవకలను అరికట్టి వక్స్ బోర్డు ఆస్తులను కాపాడాలని ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ. అజీజ్ పాషా అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న ఐదో నెంబర్ షాపుకు సంబంధించి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి భూలక్ష్మి అనే కిరాయి దారురాలువేరొకరి పేరు మీద మార్పించాలని చూస్తుందన్నారు. ఆమెపై కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. లేనట్లయితే రాష్ట్ర వర్ఫ్ బోర్డ్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు నవాబ్ జానీ ఎండి జిలాని పటాన్ పహిల్వాన్ ఇబ్రహీం బాజీ భాష నయీమ్ మోయిన్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-నాగారం

నాగారం మండల కేంద్రంలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వెంకయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ఎల్లయ్య, అప్సర్, ప్రజలు కత్తుల వెంకన్న, చంటి తదితరులు పాల్గొన్నారు.

24న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయండి

తుంగతుర్తి:ఈనెల 24న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య కోరారు.బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో,ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఈ మేరకు మెడికల్ కాలేజీ,కలెక్టర్ కార్యాలయం ప్రారంభించి అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, గుండగాని రాములు గౌడ్,దొంగరి శ్రీనివాస్,నల్లు రామచంద్రారెడ్డి,కేతిరెడ్డి గోపాల్ రెడ్డి,తునికి సాయిలు, పులుసు యాదగిరి,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి ఆధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల కోరుతున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న 53 అధ్యాపకుల నియామక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత పిజీలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి 50 శాతం కనీస విద్యార్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 24 సాయంత్రం ఐదు గంటల్లోగా జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కరెంట్ కష్టాలకు కాంగ్రెసే కారణం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- దేవరకొండ



కరెంట్ కష్టాలకు కాంగ్రెసే కారణమని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరి ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామ రైతు వైదిక భవనంలో జరిగిన రైతుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 95 శాతం మంది రైతన్నలకు మూడు గంటల విద్యుత్ సరఫరా చాలు అంటూ%౯౦% ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు దారుణం అన్నారు. ఇప్పుడిప్పుడే బాగుపడుతున్న తెలంగాణ రైతన్న బతుకులో చీకట్లు నింపే కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు చాలు అనడం సిగ్గుచేటు అన్నారు . ఒకవైపు రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతన్నల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకువచ్చేందుకు రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు శిష్యుడే అని, అందుకే చంద్రబాబు రైతు, వ్యవసాయ వ్యతిరేక ఆలోచన విధానంతోనే ఉచిత విద్యుత్తుపైన అడ్డగోలుగా మాట్లాడారన్నారు . తెలంగాణ రైతన్నలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కి వ్యతిరేఖంగా స్పందించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తే ఉచిత విద్యుత్తు రద్దు అవుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు టీవీ యాన్ రెడ్డ, పి ఎస్ సి ఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,పల్లా శ్రీకాంత్ రెడ్డి,పల్లా భూపతి రెడ్డి,ఎంపీటీసీ పల్లె పర్వతాలు,శ్రీనివాస్ రెడ్డి, నూతనగంటి రఘు,పాత్లవత్ దాస్రు,శ్రీను,వంకునవత్ రాజు కుమార్,కొమ్ము రామస్వామి, శ్రీపతి రుక్కమ్మ రెడ్డి,ధర్మ,పల్లా వెంకట్ రెడ్డి,పేర్ల యాదయ్య, జంతుక విష్ణు,బొడ్డుపల్లి కృష్ణ,అంజి,ఎల్లయ్య,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

నవతెలంగాణ-మోత్కూరు

నల్లగొండ నుంచి మోత్కూరు వచ్చే నైట్ హాల్ట్ బస్సును రద్దు చేయడంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆ బస్సును పునరుద్ధరించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మోత్కూరు వచ్చే నల్లగొండ నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీసీ మోత్కూరుబస్టాండ్లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ,నార్కట్‌పల్లి నుంచి రాత్రి 8 తర్వాత బయల్దేరి మోత్కూరుకు రాత్రి 9.30 గంటలకు వచ్చి ఉదయం 5.30 గంటలకు తిరిగి నల్లగొండ వెళ్లేదని, ఈ బస్సు విద్యార్థులకు, ప్రయాణికులు ఎంతోఉపయోగపడిందని, సుమారు ఏడాదికాలంగా ఈ బస్సును రద్దు చేయడంతో ఈ రూట్ లో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు నిమ్మల శ్రీనివాస్, బయ్యని రాజు, అవిశెట్టి అవిలిమల్లు, నిలిగొండ మత్స్యగిరి, సిహెచ్.స్వామి, నర్సింహ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



జీపీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, కార్యదర్శి నకరికంటి నరసయ్య, సహాయ కార్యదర్శి విజయకుమార్, ఎల్లమ్మ, మట్టయ్య, సైదులు, లక్ష్మయ్య, గోపాల్, ఉపేందర్, విగ్నేష్, బిక్షం, వెంకటమ్మ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నర్సింగ్ వెంకన్నగౌడ్ ఇటీవల బాధ్యతలు చేపట్టగా బుధవారం బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కొండ జానకిరాములు ఆహ్వానం పలికి, శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మామిడి నాగయ్య, సుంకరబోయిన రవి, బొమ్మకంటి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జతీయ బౌద్ధ సదస్సులో ఆకట్టుకున్న బుద్ధవనం

నవతెలంగాణ:నాగార్జునసాగర్

లడక్ లో మహా బోధి ఇంటర్నేషనల్ మెడిటేషన్ సెంటర్ నిర్వహించిన అంతర్జాతీయ బౌద్ధ సదస్సులో మంగళవారం నాడు, తెలంగాణ ప్రభుత్వం, నాగార్జునసాగర్ లో నిర్మించిన ప్రపంచస్థాయి బౌద్ధ వారసత్వ థీమ్ పార్క్- బుద్ధవనం పై ప్రదర్శించిన డాక్యుమెంటరీ, ప్రపంచ బౌద్ధ సంస్థలు, గురువులు, ప్రముఖులను ఆకట్టుకుందని, తెలంగాణ పర్యాటక శాఖ వృద్ధి సంస్థ, చైర్మన్, గెల్లు శ్రీనివాస యాదవ్ బుద్ధవనం ప్రత్యేక అధికారి మలేపల్లి లక్ష్మయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.మహా బోధి ఇంటర్నేషనల్ మెడిటేషన్ సెంటర్, లే - లడక్, స్థాపక అధ్యక్షులు, భిక్ష సంఘసేన ఆహ్వానంపై వీరు ఇరువురు ప్రారంభ సదస్సులో ముఖ్య, విశిష్ట అతిధులుగా పాల్గొని తెలంగాణాలో బౌద్ధ పర్యాటక వనరులు, బుద్ధవనం ప్రత్యేకతలపై ప్రసంగించారని , సదస్సు నిర్వాహకులు అంతర్జాతీయ ప్రతినిధుల నుంచి అనూహ్య స్పందన లభించిందని త్వరలో కొందరు ప్రముఖులు బుద్ధవనాన్ని సందర్శిస్తామన్నారని మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాబోధి సొసైటీ, చైర్మన్ కస్సప భంతే , ఇండియన్ యూనివర్సిటీస్, ప్రెసిడెంట్, డా. ప్రియ రంజన్ త్రివేది, బుద్ధవనం అధికారులు సుధన్ రెడ్డి, డి.ఆర్ .శ్యాంసుందర్రావు తెలంగాణకు చెందిన బౌద్ధ అభిమానులు కేకే రాజా, ఏకలవ్య, రమేష్ పాల్గొన్నట్లు అని లక్ష్మయ్య తెలిపారు .

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల భీమయ్య భార్య ఏర్పుల కమలమ్మ అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు కమలమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య 10000 రూపాయలు,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపి గ్రామ శాఖ ద్వారా 10000 రూపాయలు,కాంగ్రెస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వావిళ్ళ దేవదాస్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్,బిజెపి, కాంగ్రెస్, పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ధనంజయ కెజె ఎన్.గార్డెన్‌లో నిర్వహించారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బొట్ల సంపత్ చేతుల మీదుగా సభ్యత్వ రసీదులను అందజేశారు . ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు. నరసింహులు, గౌరవ సలహాదారులు. పాస్ కంటి. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చింతగింది మురళి , ఆడెపు బాలస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు బేతి రాములు, కార్యదర్శులు రాములు, వెంకటేష్, ప్రచార కార్యదర్శి గుజ్జ అశోక్, సిద్ధులు. రామ రుషి తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖాన అభివృద్ధికి విరాళం అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలోని పల్లె దవాఖానలో మంచి సౌకర్యాలు కల్పించడం కోసం పులిగిల్ల గ్రామ పోస్టల్ బ్రాంచ్ మేనేజర్ ఎడ్ల మల్లా రెడి,పుష్పలత దంపతులు గ్రామ పల్లె దవాఖాన అభివృద్ధి పనుల్లో ఫ్లోర్ మ్యాట్స్ కోసం10000 రూపాయలు విరాళంగా గ్రామ ఆశ కార్యకర్త మామిడి సుజాతకు బుధవారం అందజేశారు. .పల్లె దవాఖాన అభివృద్ధి కి ముందుకు వచ్చి తన వంతు సహాయం అందించిన మల్లా రెడ, పుష్పలత దంపతులకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ జ్యోతి , తేజస్విని , సూపర్వైజర్ సువర్ణ , స్వరూప , సౌందర్య, ఆశ కార్యకర్తలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నాసిరకం పనులపై విచారణ చేపట్టాలని వినతి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరిలో చేపడుతున్న అభివృద్ధి పనులు నాసిరకంగా ఉన్నాయని వెంటనే విచారణ చేపట్టాలని కోరుతూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి అతహార్ యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణం లో జరుగుతున్న అభివృద్ధి పనులలో ప్రణాళిక లేకుండా నాసిరకంగా చేపడుతుందడడం వలన రోడ్ల పై, వార్డ్ లలో నీళ్ల నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని ఈ విషయం పై కమిటీ వేసి విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్లో 2018-19 సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు పాఠశాల గ్రంథాలయానికి 15 వేల రూపాయల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పాఠ్యపుస్తకాలను బహుకరించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పాఠశాలకు ఉపయోగపడే సామాగ్రిని బహుకరించినందుకు పూర్వ విద్యార్థులను అభినందించారు.

ఇండస్ట్రీస్ సెఫ్టీపై అవగాహన

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఈ నెల 17, 18 తారీకులలో విజయవాడ పార్కు ఎన్ హెూటల్లో శిక్షణ తరగతులు నిర్వహించగా ఇట్టి శిక్షణలో యూనియన్స్ బలోపేతం, ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ ఇండస్ట్రీస్ సేఫ్టీ గురించి చాలా నేర్చుకోవడం జరిగిందని నూకపంగ నాగయ్య, సుందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా జపాన్ ప్రతినిధులు పరీక్షలు నిర్వహించగా తాము క్వాలిఫై అయ్యామని ఈమేరకు వారు మాకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ ట్రైనింగ్ క్లాస్ లకి తెలంగాణ రాష్ట్రం నుండి మా ఇద్దరినీ సెలెక్ట్ చేసి పంపించిన తెలంగాణ రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్నకి, సహాయ సహారాకారాలు అందించిన ఆంధ్రప్రదేశ్ ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీసా క్రాంతి కుమార్‌కి, జాతీయ జాతీయ ఐఎన్టీయూసీ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని వెల్మగూడెం జెడ్‌పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం టెన్త్, ఇంటర్ దూర విద్యా కేంద్రం మంజూరు అయిందని ప్రధానోపాధ్యాయులు హిమవంత్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరం నుంచి అడ్మిషన్స్ జరుగుతుతాయని, పదవతరగతి, ఇంటర్ పూర్తికాకుండా మధ్యలో బడి మానేసిన వారు, ఫెయిలై చదువు మానేసినవారు, ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని పేర్కొన్నారు. వివరాలకు 8919350463, 9908545764 ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరని కోరారు.

బీఎల్ఓలకు అవగాహన

నవతెలంగాణ -పెద్దవూర

మండల కేంద్రంలోని జెడ్‌పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం బూత్ లెవల్ అధికారులకు రెవిన్యూ సిబ్బంది ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ లిస్టు తయారు చేయడం, ఓటరుసవరణలు, బదిలిచేయడం, కొత్త ఓటర్లును చేర్చడం, చనిపోయినవారివి తొలగించడం వంటి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సైదులుగౌడ్, డిప్యూటీ తహసిల్దార్ రంగారెడ్డి, ఆర్ఐ దండ శ్రీనివాసరెడ్డి, మాస్టర్ ట్రైనీర్స్ ఇరుమాది పాపిరెడ్డి, మేదరి దేవేందర్, శేషయ్య,ప్రసాద్, సాలయ్య, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

చిన్న వర్షానికి చెరువును తలపిస్తున్న రోడ్డు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణం గాంధీ నగర్‌లోని సిపిఐ ఆఫీస్ ,కోపరేటివ్ బ్యాంకు ఎదురుగా ఉన్న రోడ్లు చిన్నపాటి ముసురు వర్షానికే చెరువులను తలపిస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న చిన్నపాటి ముసురుకు రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో కాలినడకన వారికి, ద్విచక్ర వాహనాలు, రోడ్డుకి ఇరువైపులా ఉన్న వివిధ రకాల వ్యాపార దుకాణాల వారికి తీవ్ర ఇబ్బందిగా నెలకొంది. గత 10 నెలల క్రితం అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు చేపట్టి గుంతలను పూడ్చకపోవడంతో చిన్న వర్షానికె గుంతలలో నీళ్లు నిలిచి వాహనాలు, కాలినడకన వారు పోలేని పరిస్థితి నెలకొందని కాలనీవాసులు వాపోతున్నారు.13 డిసెంబర్ 2022 రోడ్డుకి శంకుస్థాపన చేసి రోడ్డు వేయని పరిస్థితితో శిలాఫలకాలకే పరిమితం అయిందని ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు వేసిన రోడ్డుకి ఎత్తు ఫలాలు ఉండడంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోవడంతో పాదాచారులు, మోటార్ సైకిల్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుకు ఇరువైపులా బంగారం షాపులు ఎక్కువగా ఉండడం, బ్యాంకులు, కాలేజీలు, ఈ గల్లీలో ఉండటం వల్ల విద్యార్థులు, దుకాణదారులు, వినియోగదారులు, ప్రజలు, తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పటికే చాలా మోటార్ సైకిల్స్ నీళ్లలో ఉన్న గుంతల ఎత్తు తెలవక కింద పడి గాయాలైన సంఘటనలు జరిగాయి. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-దామరచర్ల

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 21 న కలెక్టర్ ఎదుట నిర్వహించే ధర్నాకు పెద్ద ఎత్తున గ్రామ పంచాయితీ కార్మికులు హాజరై విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బీ.దయానంద్ కోరారు. దామరచర్లలో బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, జహీర్, ఏ. సైదులు, కృష్ణారెడ్డి, అవాజ్ కమిటీ సభ్యులు ఎస్కే.కాజా మొయిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించండి

నవతెలంగాణ-నకిరేకల్



మోడీ ఫాసిస్టు విధానాలపై, నల్ల చట్టాల రద్దుకై ఉద్యమించడమే పజ్జూరి కృష్ణారెడ్డికి ఘనమైన నివాళి అని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి పేర్కొన్నారు. గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ నాయకుడు పద్దువులు కృష్ణారెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఫ్వాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడోజు వెంకన్న, పుట్ట సత్యం, చెరుకు సైదులు, పుట్ట కలమ్మ, జానపాటి దేవయ్య పాల్గొన్నారు.

మల్లెబోయిన లింగస్వామి మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని వల్లభాపురం గ్రామానికి చెందిన మల్లెబోయిన లింగస్వామి గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆమె వెంట బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన ప్రసాద్, మాజీ సర్పంచ్ బీమానబోయిన వెంకటేశ్వర్లు,నాయకులు మాధ లక్ష్మీనారాయణ, నిమ్మల సైదులు, అంబటి శ్రీను పాల్గొన్నారు.

నేడు బెస్ట్ అవైలబుల్ దరఖాస్తులకు డ్రా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023 - 24 సంబంధించి బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ విద్యార్థుల ఎంపిక కోసం నేడు డ్రా తీస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఒకటో తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 2 గంటలకు ఐదో తరగతి విద్యార్థుల ఎంపిక కోసం డ్రా తీయనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా కలెక్టరేట్ లోని ఉదయాదీత్య భవన్ కు హాజరుకావాలని తెలిపారు.

కాంట్రాక్టు కోసం రోడ్డును పగలగొట్టారు..

- తాటికూల్ ఎక్స్ రోడ్డులోని ఆర్ అండ్ బీ రోడ్డు పగలగొట్టిన మున్సిపల్ అధికారులు
- రోడ్డు పగలగొట్టడంతో కాలి నడకన, వాహనదారులకు ఇబ్బందులు

నవతెలంగాణ-దేవరకొండ



కాంట్రాక్ట్ కోసం అందరికీ ఉపయోగపడుతున్న ఆర్ అండ్ బి రోడ్డును మున్సిపల్ అధికారులు, చైర్మన్ కుమ్మక్కై జెసిబితో పగలగొట్టారని పట్టణంలోని తాటి కోల్ రోడ్డు ఇరువైపులా ఉన్న కాలనీవాసులు , తాటి కోల్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంఘటన బుధవారం పట్టణంలోని తాటి కోల్ ఎక్స్ రోడ్డులో చోటుచేసుకుంది. పట్టణంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా వర్షపు నీరు పోయేటందుకు గత 8 సంవత్సరాల క్రితం ఓపెన్ కాలువలను నిర్మించారు. ఆ కాలువలకు ఇరువైపులా నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారు తమ ఇండ్ల నుండి వచ్చే మురికి నీరు పైపులను కాలువలోకి మళ్ళించారు .రోడ్డుకు ఇరువైపులా దుకాణ సముదాయాల యాజమానులు ఓపెన్ కాలువలపై కాంక్రీట్ తో స్లాబ్ వేసు కోవడం, ఇటికలతో మెట్లు కట్టుకోవడం తో ఓపెన్ కాలువలు మూసుకుపోయాయి. దీంతోపాటు వివిధ రకాల చెత్త ,ప్లాస్టిక్ కవర్లు, వేయడంతో వర్షపు నీరు ,మురికి నీరు ,పోకుండా ఓపెన్ కాలువలు నిండి పోయి దుర్వాసన చోటు చేసుకుంది .వర్షానికి వర్షపు నీరు రోడ్డుమీదికి రావడంతో ఇబ్బందులు నెలకొంటున్నాయి. వర్షపు నీరు ,మురికి నీరు పోకుండా కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు వరంగల్ జిల్లాకు చెందిన కార్మికులతో గత నెల రోజుల నుండి చెత్తను తొలగించే పని చేపట్టారు. దీనిలో భాగంగా డిండి రోడ్డు లో కుడి వైపున కాలువల లో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ కవర్లు ను తొలగించి నీళ్లు పోయే విధంగా పనిచేశారు .తమ ఇంటి ముందు ఉన్న కాలువలో చుక్క నీరు నిలవకూడదని వర్షపు నీరు, డ్రైనేజీ నీళ్లు ,పోవడం లేదని ఓ రిటైర్డ్ రెవిన్యూ అధికారి మున్సిపల్ చైర్మన్ కు ,అధికారులకు, ఫిర్యాదు చేయడంతో తాటి కోల్ ఎక్స్ రోడ్ లో 40 ఫీట్లు గల ఆర్ అండ్ బి రోడ్డు ను జెసిబి తో పగులగొట్టారు. అంతకుముందు కాలువ పైభాగాన వేసిన స్లాబ్, మళ్లీ దానిపై ఆర్ అండ్ బి రోడ్డు వేశారు. జెసిబి తో ఆర్ అండ్ బి రోడ్డు, కాలువపై ఉన్న స్లాబును, పగులగొట్టారు .రోడ్డును పగలగొట్టడం వల్ల తాటి కోల్ గ్రామానికి వెళ్లే బస్సులు, వాహనాలు, ప్రయాణికులు, తాటి కోల్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వివిధ కాలనీవాసులు, దుకాణదారులకు ఇబ్బందులు తప్పవు. ఇప్పటికే పట్టణంలో రోడ్లు సక్రమంగా లేక సతమతమవుతున్న పరిస్థితులలో మంచిగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును పగలగొట్టి మున్సిపల్ అధికారులు కొత్త సమస్య తో ప్రజలకు, వాహనాదారులకు మరింత ఇబ్బందుల పాలు చేశారని ఆరోపణలు వస్తున్నాయి. రోడ్డుకి ఇరువైపులా ఉన్న కాలువల పైన ఉన్న స్లాబులను, మెట్లను తొలగించి, చెత్తను ,ప్లాస్టిక్ కవర్లను తొలగించే విధంగా చేయాల్సింది పోయి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఆర్ అండ్ బి రోడ్డును పగలగొట్టడం కాంట్రాక్టు లబ్ది పొందడం కోసమేనని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు ఇప్పట్లో రోడ్డు వేసే పరిస్థితి లేదని ,ఆ రోడ్డును మళ్లీ వేయాలంటే ఆ కాంట్రాక్టర్ కె అప్పగించాల్సి ఉంటుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు .మున్సిపల్ చైర్మన్ నివాసమున్న హనుమాన్ నగర్ కాలనీ లో అండర్ డ్రైనేజీ, రోడ్లు, సౌకర్యం ఉన్నప్పటికీ ,తాటి కోల్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలనీవాసులకు కనీసం రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతుండగా, ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును పగలగొట్టి మరింత ఇబ్బందులకు గురయ్యామని కాలనీవాసులు వాపోతున్నారు.



శంకర్ చికిత్సకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన పగిళ్ల చెన్నయ్య సుగుణమ్మ కుమారుడు శంకర్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. నల్లగొండలోని రివర్ నీమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సంతోష సైదులు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని మునుగోడు మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి తెలియజేశారు. వెంటనే స్పందించి శంకర్ వైద్య ఖర్చుల నిమిత్తం సోమవారం 50 వేల రూపాయలను పంపారు. ఆ నగదును సైదులు ఆస్పత్రికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితి పరిశీలించి అనంతరం ఆస్పత్రి వద్ద ఉన్న కుటుంబ సభ్యులకు రాజగోపాల్‌రెడ్డి పంపిన 50వేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకి అందించాడు. ఈ సందర్భంగా చీకటి మామిడి సర్పంచ్ తాటికొండ సంతోష సైదులు మాట్లాడారు. నగదు అందించిన వారిలో పగిళ్ల నగేష్, నిరంజన్, రాజు తదితరులు ఉన్నారు.

ఉపాధి అవకాశాలను సద్వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్



అందుబాటులోని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో బుధవారం రోజున ప్రొద్దటూరు శ్రీనివాస్, పొద్దటూరు కిరణ్ కుమార్ ఏర్పాటు చేసిన పిజెఆర్ రాఖీ తయారీ కేంద్రాన్ని ఆయన బీఆర్ఎస్ నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాఖీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉపాధి అవకాశాలను కల్పించబోతున్న పీజేఆర్ రాఖీ తయారీ కేంద్రం నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, ఏఎంసీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ మేండే సైదులు, సాయి కృష్ణ షాపింగ్ మాల్ అధినేత శివకోటి యాదగిరి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య , కోనేటి కృష్ణ , పందిరి గీత రమేశ్, సిలివేరు మౌనిక శేఖర్, రేముడాల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కే.అపూర్వరావు ఆదేశాల మేరకు బుధవారం ట్రాఫిక్, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నందు నల్లగొండ పట్టణంలోని ఎంవీఆర్ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఇంచార్జి ఆర్ఐ సంతోష్ విద్యార్థులకు వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలకు గురి కాకుండా పాటించాల్సిన నియమాల పట్ల అవగాహన పెంచుకోవాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన ఉండాలని అప్పుడే ప్రమాదాలకు గురి కాకుండా ఉండవచ్చున్నని తెలిపారు. విద్యార్థులకు రోడ్డు సంకేతాలు, లేన్ క్రమశిక్షణ, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, డ్రైవింగ్ నైపుణ్యాల గూర్చి సిమ్యులేటర్ మో బైక్ సహాయంతో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంపత్, ఏయస్ఐ జహంగీర్,హెడ్ కానిస్టేబుల్ కాంతారావు, కానిస్టేబుల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికులకు అఖిలపక్షాల మద్దతు

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల నిరవధిక సమ్మెకు బుధవారం 14వ రోజు అఖిలపక్ష అఖిలపక్ష నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపి మద్దతు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బిజెపి, తెలుగుదేశం, పార్టీ, డిఎస్పి ,ప్రజా సంఘాలు, దళిత సంఘాలు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి నాయకులు మాట్లాడుతూ జిపి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేకపోతే అన్ని పార్టీలు సమ్మెకు అండగా ఉండి ప్రత్యక్షంగా అన్ని పార్టీల నాయకులు పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాంపల్లి సంజీవ, కోనేటి సాయి, గడ్డం శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య, బిజెపి మండల అధ్యక్షులు పూల వెంకటయ్య, గాదెపాక నాగరాజు, బిఎస్పి నాయకులు పెరమండ్ల రాంబాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు మోగదాల పార్వతమ్మ, మహేష్, డి.ఎస్.పి నాయకులు ఇరిగి సుధాకర్, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరి సాయిరాం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు నాంపల్లి నరేష్, గాదేపాక మరియమ్మ వెంకటయ్య, శంకర్ ,లక్ష్మయ్య, హరికృష్ణ, జుమ్కీలాల్, పాన్కు, స్వామి యాదగిరి జైపాల్ రెడ్డి, రోశయ్య యాదమ్మ, అరుణ, పార్వతమ్మ, సులోచన, సైదమ్మ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

8,937 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక విడుదల

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2023-24 ను అర్.బి.ఐఎల్డీఓ విభవ్ విడుదల చేశారు.బుదవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన సమావేశంలో 8937 కోట్లతో రూపొందించిన వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం మొత్తం లక్ష్యం రూ. 8937 కోట్లు ఉండగా, ఇందులో పంట రుణాలు రూ.4909.19కోట్లు, టర్మ్ లోన్లు, రూ.2266.22కోట్లు, సూక్ష్మమధ్య,చిన్న తరహా పరిశ్రమలకు రూ.821.64కోట్లు, ఇతర ప్రాధాన్యతా రంగం లకు రూ.438.31కోట్లు, ప్రాధాన్యతేతర రంగం కు రూ.501.65కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ లు వివిధ రంగాలకు కేటాయించిన లక్ష్యం ను సాధించాలని అన్నారు. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఆర్థిక అక్షరాస్యత శిబిరాలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. గత సంవత్సరం అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అనుబంధ రంగాలకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేదని, కావున ఈ సంవత్సరం అన్ని బ్యాంకులు ఈ లక్ష్యం లపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.యం శ్రామిక్, గృహ నిర్మాణ పిడి. రాజ్ కుమార్, నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, పిడి.మెప్మా కరుణాకర్, వ్యవసాయ శాఖ జెడి.సుచరిత, బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకై ముందుకు సాగుదాం

అమరుల స్మారక కమిటీ రాష్ట్ర నాయకులు బొమ్మ కంటి కొమరయ్య

నవ తెలంగాణ-నార్కట్‌పల్లి

అమరుల ఆశయ సాధనకై ముందుకు సాగుదాం అని అమరుల స్మారక కమిటీ రాష్ట్ర నాయకులు బొమ్మ కంటి కొమరయ్య పేర్కొన్నారు . మండల పరిధిలోని. పల్లెపహడు గ్రామంలో బుధవారం సిపిఐ(ఎం-ఎల్)జనశక్తి నాయకులు కామ్రేడ్ భరత్, కామ్రేడ్ పజ్జూరి కృష్ణారెడ్డి, కామ్రేడ్ రాజు ల 23వ వర్ధంతిని పురస్కరించుకుని అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో సరసనపల్లి అమరుల స్మారక కార్థం సీపీఐ(ఎం-ఎల్)జనశక్తి పార్టీ నిర్మించిన స్మారక స్థూపం వద్ద జెండా ఎగరవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఐ(ఎం-ఎల్)జనశక్తి నాయకులు కామ్రేడ్ భరత్, కామ్రేడ్ పజ్జూరి కృష్ణారెడ్డి, కామ్రేడ్ రాజు లు జులై,19, 2000 సంవత్సరంలో సరసనపల్లిలో జరిగిన పోలీసు ల ఎదురుకాల్పుల్లో అమరులైనారని గుర్తుచేశారు. వారి ఆశయాల సాధనకోసం బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు మల్సూర్,సురేష్,రాకేష్, సుధాకర్,విశాల, అరుంధతి అమరుల స్మారక కమిటీ నాయకులు బంటు రామలింగయ్య, సంజీవరెడ్డి, సత్తయ్య, మంగమ్మ వెంకన్న, గురువయ్య, మల్లయ్య, నాగరాజు, జాని,యాకన్న, కె.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే మంచి భవిష్యత్తు

నవతెలంగాణ-నిడమనూరు

విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందనీ కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుదవారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాటశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కెసిఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో బ్యాగులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి ఉపాద్యాయులు సైదా నాయక్ శ్రీనివాస్ వెంకన్న జనార్దన్ జలెందర్ లాలూ శ్రీదేవి మనోహరి అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడ్డం రవికుమార్ అరుణ్ ప్రసాద్ ఫైజాల్ సాయి రోహిత్ అరున్ సాయి తదితులున్నారు.

జీపీ కార్మికులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఆయా గ్రామాలలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులందరును రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి అఖిలపక్ష నాయకులు అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలో గత 13 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులకు అఖిలపక్షం నాయకులు ఆధ్వర్యంలో వారికి మద్దతు తెలిపి స్థానిక రహదారుల పైన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, సిరాజ్ ఖాన్ , బొడ్డుపల్లి సైదులు,నల్ల వెంకటయ్య, కైసర్ ఖాన్, సుధాకర్, ఎంపిటిసి జగన్ నాయక్, రాజు నాయక్ , కోర్ర లచ్చిరాం నాయక్, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, ఉపసర్పంచ్ ఏ కుల సురేష్ , మంగ్యా నాయక్ , నాయక్ సేవ నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కట్టంగూర్ : నవతెలంగాణ కట్టంగూర్ జూలై 19బీ సమస్యల పరిష్కారం కొరకు పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారం 14 రోజుకు చేరుకుంది సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు పొన్న అంజయ్య,తాటి కొండయ్య,కానుగు వెంకన్న,పల్లె జానయ్య,భాగ్యరేక,గూడుగుంట్ల వెంకటయ్య,మేడి వెంకన్న,రత్నం,నర్సింగు శ్రీను,రాంబాబు కాసర్ల స్వప్న ఉన్నారు.

దేవరకొండ : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే నేనా వద్ద బాలు నాయక్ డిమాండ్ చేశారు బుధవారంఆర్డఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న నియోజకవర్గ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలుపుతూ మాట్లాడారు. కరోనా కష్టకాలంలో గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు చేసి ప్రాణాన్ని త్యాగముగా పనిచేసిన గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద భీమ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, కొండూరు భవాని పవన్ కుమార్, పట్టణ అధ్యక్షులు యూనుస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,ఉమెర్,వంకూడవత్ రమేష్ నాయక్,గిరి యాదయ్య, మల్లేష్, నేనావత్ కుమార్ నాయక్, శేఖర్,సాగర్,సలీమ్, రాజు,సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

ముసురుతో ఊరట..
పత్తి రైతుల్లో ఆనందం

- అత్యధికంగా మునుగోడులో, అత్యల్పంగా పెద్దవూరలో వర్షపాతం నమోదు
- 158.7 మిల్లీమీటర్లకు 137.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లాలో వర్షం మురిపించింది. సోమవారం రాత్రి నుంచి ముసురు పడడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ముఖ్యంగా నెల రోజులుగా వరుణుడి కోసం కర్షకులు కల్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. భారీ వర్షాలు పడకపోయినా రోజంతా ముసురు ఉండడంతో రైతులకు ఊరట లభించింది. మరో మూడు, నాలుగు రోజులు ఇలానే ఉంటే పంటలకు అనుకూలంగా ఉంటుందని అన్నదాతలు అభిప్రాయపడుతున్నారు. వర్షా బావ పరిస్థితులలో పలువురు రైతులు వేసిన పత్తి మొలకెత్తలేదు. మరోసారి వేయాల్సి వచ్చింది. మంగళవారం రోజు అంతా చినుకులు పడడంతో రైతుల్లో ఆనంద వ్యక్తం అవుతుంది. పత్తి సాగు చేయడానికి రైతుల సిద్ధమవుతున్నారు.

నమోదైన వర్షం...

సోమవారం నుండి బుధవారం సాయంత్రానికి జిల్లావ్యాప్తంగా నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మునుగోడులో 28.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. చిట్యాలలో 24.4, వేములపల్లిలో 20.8, చండూరులో 19.7, నకరికల్ 16.6, కట్టంగూరులో 16.5, నార్కెట్పల్లిలో 16.3, శాలిగౌరారం 15.7, నల్లగొండ 15.0, మర్రిగూడ 14.5, మాడుగుల పల్లి 13.9, తిప్పర్తి 13.8, గుర్రంపోడు 13.2,చింతపల్లి 13.1, మిర్యాలగూడ, దామరచర్ల, నాంపల్లి లలో 12.3, గుండపల్లి 11.8, చందంపేట 9.8, కనగల్ 8.6, కేతేపల్లి 8.3, త్రిపురారం 8.0, గట్టుప్పల్, అడవిదేవుల పల్లి, నిడమనూర్లలో 7.8, పీఏ పల్లి 7.7, అనుముల, తిరుమలగిరి సాగర్ లలో 7.2, దేవరకొండ 6.3, నేరేడు కొమ్ము 5.5, కొండమల్లపల్లి 5.5, పెద్ద ఊరలో 5.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జూన్ 1 నుండి నేటి వరకు 158.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావలసి ఉండగా 137.1 నమోదు అయింది. ఇప్పటికీ 14 శాతం లోటు వర్షపాతం నమోదయింది.

నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- డీఎంహెచ్‌వో డాక్టర్ కొండలరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నేడు నిర్వహించ నున్న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినంను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయ వంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం నిర్వహణ పై టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొండల్ రావు మాట్లాడారు. జిల్లాలో ఉన్న 1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను నమిలి మింగించాలని కోరారు. ఈ కార్యాక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లాలోని 3,88,222 మంది పిల్లలకు మాత్రలు అందించుటకు 4,49,000 అల్బెండజోల్ మాత్రలను అందించుటకు సిద్ధంగా ఉంచాము అని అన్నారు. జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి అబ్దుల్ జమీర్ మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగులతో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుందని, రక్తహీనత, చదువుపై శ్రద్ధ తగ్గడం, చిరాకు, మతి మరపు లాంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో చోరీ

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామం వద్ద ఉన్న శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో చోరీ జరిగిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం రాత్రి ఆలయ గర్భగుడి తాళాలు పగల కొట్టి గుర్తుతెలియని వ్యక్తులు అమ్మవారి రెండు వెండి కిరీటాలు, ఒక వెండి శటగోపం, రెండు జతల బంగారు పుస్తెలు చోరీకి గురైనట్లు తెలిపారు. వెంటనే క్లూస్ టీం వివరాలను సేకరించి ఆలయ చైర్మన్ యాదా గురునాథం ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మత్స్య సంపదయోజన పథకం సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్యకారులందరికి సబ్సిడీపై మూడు చక్రాల వాహనాలు, నాలుగు చక్రల వాహనాలు ఈ పథకం కింద సబ్సిడీపై మంజూరు చేయబడుతుందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ దేవరకొండ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మత్స్యకారులందరు దరఖాస్తు చేసుకొని ఈ సబ్సిడీ వాహనాలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు దరఖాస్తు చేసుకోనే వారికి పురుషులకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, డ్రైవింగ్ లైసెన్సు, దరఖాస్తు ఫారం కలిగి ఉండాలి. మహిళలకు అయితే ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, దరఖాస్తు ఫారం ఉండాలి. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

ఎంజీయూ పాలకమండలి సభ్యుల పదవికాలం పొడిగింపు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల పాలకమండలి సభ్యుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో వారి పదవీ కాలాన్ని ఏడాది పాటు లేదా తదుపరి సభ్యుల నియామకం వరకు పొడిగిస్తున్నట్లు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకటి కరుణ ఐఏఎస్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తద్వారా ఎంజీ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుల పదవీకాలం కూడా పొడిగించినట్లు ఎంజి యూనివర్సిటీ అధికారులు. ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

'రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి'

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



తెలంగాణ రాష్ట్ర రైతులకు కాంగ్రెస్ పార్టీ పిసిసి ఛీ రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావతి రవీంద్ర కుమార్‌నాయక్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లి పాకల గ్రామంలో రైతు వేదిక నందు ఏర్పాటు చేసినటువంటి రైతుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దసురు నాయక్, జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, నేనావత్ రాంబాబు నాయక్, మాడుగుల యాదగిరి, శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ మధు నాయక్, వెంకట్ నర్సు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.


గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023 - 24 కు సంబంధించి ఖాళీగా ఉన్న అతిథి ఆధ్యాపక పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ గణ శ్యామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పిజి లో 55 శాతం మార్కులు ఉన్నవారు అర్హులని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు ఉన్నవారు అర్హులని తెలిపారు. నెట్, సెట్, పిహెచ్డి, బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఆంగ్లంలో 3, తెలుగు 3, వాణిజశాస్త్రం 2, బి బి ఏ 2, డాటా సైన్స్ 1, గణిత శాస్త్ర 1, బయోటెక్నాలజీ 1, కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్ 7, స్టాటి స్టిక్స్ 1, టాక్సేషన్ 1, పోస్టు లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎన్జీ కళాశాల కార్యాలయంలో సంప్రదించి ఈనెల 24 లోపు దరఖాస్తు అందజేయాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 26వ తేదీన ఉదయం 10:30 గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని పేర్కొన్నారు.

వానొస్తే బేజారు..

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలోని ఆర్ అండ్ బి రోడ్డు మట్టి తేలి గుంతలు గుంతలుగా ఏర్పడి పూర్తిగా దెబ్బ తినడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షాలు కురిసినపుడు గుంతలలో మోకాళ్ళ లోతు నీరు చేరడంతో రోడ్డు కనబడక గ్రామ ప్రజలు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.రోజుల తరబడి గుంతలలో నీరు నిల్వ ఉండడం మూలంగా దోమల బెదడతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని,తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.